रजिस्ट्री सं डी−२२९
Registered No. D-221
రిజిస్ట్రీ సంఖ్య డి-221

Price: Rs. 5.00 Paise.
మూల్యము: రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ
भाग XVI अनुभाग 1
Part XVI Section 1
భాగము XVI అనుభాగము 1
प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं १ | नई दिल्ली | सोमवार | २८ सितंबर, १९९२ | ६ अश्विन, १९१४ शक | खंड ७ |
| No. 1 | New Delhi | Monday | 28th September, 1992 | 6th Aswin, 1914 Saka | Vol. 7 |
| సంఖ్య 1 | న్యూఢిల్లీ | సోమవారము | 28వ సెప్టెంబరు, 1992 | 6 ఆశ్వయుజ, 1914 శక | సంపుటము 7 |

MINISTRY OF LAW AND JUSTICE

(LEGISLATIVE DEPARTMENT)

New Delhi, 16th December, 1991/21st Agrahayan, 1913 Saka

The translations in Telugu of the following, namely:-

(1) The Official Secrets Act, 1923 (Act 19 of 1923)
(2) The Special Marriage Act, 1954 (Act 43 of 1954)
(3) The Essential Commodities Act, 1955 (Act 10 of 1955)
(4) The Essential Commodities (Special Provisions) Act, 1981 (Act 18 of 1981); and
(5) The Prevention of Corruption Act, 1988 (Act 49 of 1988) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వ శాఖ

## [శాసన నిర్మాణ విభాగము]

న్యూఢిల్లీ, 16 డిసెంబరు, 1991/21 అగ్రహాయన 1913 శక.

ఈ క్రింది చట్టములు అనగా:-

(1) ది అఫిషియల్ సీక్రెట్స్ యాక్టు, 1923 (1923 లోని 19వ చట్టము).
(2) ది స్పెషల్ మ్యారేజ్ యాక్టు, 1954 (1954 లోని 43వ చట్టము).
(3) ది ఎస్సెన్‌షియల్ కమాడిటీస్ యాక్టు, 1955 (1955 లోని 10వ చట్టము).
(4) ది ఎస్సెన్‌షియల్ కమాడిటీస్ (స్పెషల్ ప్రొవిజన్స్) యాక్టు, 1981 (1981 లోని 18వ చట్టము); మరియు
(5) ది ప్రివెన్షన్ అఫ్ కరప్షన్ యాక్టు, 1988 (1988 లోని 49వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములు రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములు ఆ చట్టములకు ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973 లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఎ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ప్రత్యేక వివాహ చట్టము, 1954

(1954 లోని 43వ చట్టము)

(9 అక్టోబరు, 1954)

కొన్ని సందర్భములలో ఒక ప్రత్యేకమైన వివాహ పద్ధతిని ఏర్పాటు చేయుటకును, అట్లు జరిగిన వివాహములను, కొన్ని ఇతర వివాహములను రిజిస్ట్రరు చేయుటకును, విడాకులకును నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యముయొక్క ఐదవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయనైనది:-

## అధ్యాయము 1.

## ప్రారంభిక.

1. (1) ఈ చట్టమును ప్రత్యేక వివాహ చట్టము, 1954 అని పేర్కొన వచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా, యావద్భారత దేశమునకు విస్తరించును మరియు జమ్మూ-కాశ్మీరు రాజ్యమునందుండి ఈ చట్టము విస్తరించు నట్టి రాజ్యక్షేత్రములలో అధివాసముగల భారతదేశ పౌరులకు కూడ వర్తించును.

(3) కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయు నట్టి తేదీ నుండి ఈ చట్టము అమలులోనికి వచ్చును.

2. ఈ చట్టములో సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఏ) (..........)

(బీ) "వరుసకాని సంబంధము"- ఒక పురుషునికి ఒకటవ అనుసూచిలోని, భాగము 1లో పేర్కొనిన వ్యక్తులలో, ఎవరితోనైనను, మరియు ఒక స్త్రీకి సదరు అనుసూచిలోని భాగము 2లో పేర్కొనిన వ్యక్తులలో ఎవరితోనైననుగల సంబంధము వరుసకలువని సంబంధమగును;

<u>విశదీకరణము 1</u>:- "సంబంధము" నందు ఈ క్రిందివి చేరియుండును:

(ఏ) పూర్ణ-రక్తసంబంధమేకాకుండ, అర్ధ లేక ఏకోదర రక్తసంబంధము కూడ;

(బీ) ఔరస రక్తసంబంధమే కాకుండ అనౌరస రక్తసంబంధము కూడ;

(సీ) రక్తసంబంధమే కాకుండ దత్తత రీత్యా ఏర్పడిన సంబంధము కూడ;

మరియు ఈ చట్టములో సంబంధమును గురించిన అన్ని పదములను ఆ ప్రకారముగా అన్వయించవలెను.

<u>విశదీకరణము 2</u>:- "పూర్ణ రక్తసంబంధము", "అర్ధ రక్తసంబంధము" - ఇద్దరు వ్యక్తులు ఒకే పూర్వికుని వలన ఒకే భార్యకు కలిగిన సంతతివారైనప్పుడు పూర్ణ రక్తసంబంధము ద్వారాను, ఒకే పూర్వికుని వలన వేరు, వేరు భార్యలకు కలిగిన సంతతి వారైనప్పుడు అర్ధ రక్తసంబంధము ద్వారాను వారు ఒకరికొకరు సంబంధితులని చెప్పబడుదురు.

<u>విశదీకరణము 3</u>:- "ఏకోదర రక్తసంబంధము" - ఇద్దరు వ్యక్తులు ఒకే పూర్వికురాలికి వేరువేరు భర్తలవలన కలిగిన సంతతి వారైనప్పుడు, వారు ఏకోదర రక్తసంబంధము ద్వారా ఒకరికొకరు సంబంధితులని చెప్పబడుదురు.

విశదీకరణము 4:- విశదీకరణములు 2 మరియు 3లలో "పూర్వీకుడు" అను పదపరిధిలో తండ్రియు, "పూర్వీకురాలు" అను పదపరిధిలో తల్లియు చేరియుందురు.

(సీ) (..........)

(డీ) "జిల్లా" అనగా- వివాహ అధికారి విషయములో- 3వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1) లేక (2)ల క్రింద అట్టి అధికారిగా ఏ ప్రాంతమునకై నియమింపబడెనో ఆ ప్రాంతము అని అర్థము;

(ఈ) "జిల్లా న్యాయస్థానము" అనగా నగర సివిలు న్యాయస్థానముగల ఏ ప్రాంతములోనైనను ఆ న్యాయస్థానము అనియు, ఏదేని ఇతర ప్రాంతములో ఆరంభిక అధికారితగల ప్రధాన సివిలు న్యాయస్థానమనియు అర్థము, మరియు ఆ పదపరిధిలో రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా, ఈ చట్టములో ఉల్లేఖించిన విషయములను గూర్చి అధికారిత కలిగియుండునట్లుగా నిర్దిష్టపరచు ఏదేని ఇతర సివిలు న్యాయస్థానము చేరియుండును;

(ఎఫ్) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేసిన నియమావళి ద్వారా విహిత పరచిన అని అర్థము;

(జీ) సంఘ రాజ్యక్షేత్రము విషయములో "రాజ్యప్రభుత్వము" అనగా దాని పాలకుడు అని అర్థము.

వివాహాధికారులు. 3. (1) ఈ చట్టము నిమిత్తము రాజ్యప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా రాజ్యమునకంతటికిగాని అందలి ఏదేని భాగమునకుగాని ఒకరిని లేక అంతకెక్కువ మంది వివాహ అధికారులను నియమించవచ్చును.

(2) జమ్మూ-కాశ్మీరు రాజ్యములో నుండి ఈ చట్టము విస్తరించునట్టి రాజ్య క్షేత్రములలో అధివాసముగల భారతదేశ పౌరులకు ఈ చట్టమును వర్తింపచేయుటలో ఈ చట్టము నిమిత్తము, కేంద్ర ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా, ఆ రాజ్యమునకుగాని, అందలి ఏదేని భాగమునకుగాని వివాహాధికారులుగా ఉండదగినవారని తాము తలచునట్టి కేంద్ర ప్రభుత్వాధికారులను నిర్దిష్టపరచవచ్చును.

## అధ్యాయము 2.

## ప్రత్యేక వివాహములను జరుపుట.

ప్రత్యేక వివాహములను జరుపుటకు సంబంధించిన షరతులు. 4. వివాహములను జరుపుటకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని యితర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, వివాహము జరుగునప్పుడు ఈ క్రింది షరతులు నెరవేరినచో, ఈ చట్టము క్రింద ఏ యిరువురి వ్యక్తుల మధ్యనైనను వివాహము జరుపవచ్చును, అవేవనగా:-

(ఏ) వరునికి జీవించియున్న భార్యగాని, వధువుకు జీవించియున్న భర్తగాని ఉండరాదు;

(బీ) వధూవరులలో ఎవరైనను-

(i) మతిస్థిమితములేని కారణముగా చెల్లెడు సమ్మతిని ఈయజాలనివారై ఉండరాదు; లేక

(ii) చెల్లెడు సమ్మతిని ఈయగలిగి ఉన్నను వివాహమునకును, సంతానోత్పత్తికిని అనువుగానట్టి రకపు, లేక అనువుకానంతటి మనోవైకల్యముగలవారై ఉండరాదు; లేక

(iii) ఉన్మాదమునకు లేక మూర్ఛరోగమునకు మరల మరల గురియగు చుండెడి వారు కారాదు;

(సీ) పురుషునికి ఇరువదియొక్క సంవత్సరముల వయస్సు, స్త్రీకి పదు నెనిమిది సంవత్సరముల వయస్సు నిండియుండవలెను;

(డీ) వారు వరుసకాని సంబంధముగలవారై యుండరాదు:

అయితే, వివాహ పక్షకారులలో కనీసము ఒకరికి వర్తించెడి ఆచారమును బట్టి వారిద్దరి మధ్య వివాహము జరుగుటకు వీలున్ననే తప్ప, వారు వరుసకాని సంబంధముగల వారైనప్పటికిని, అట్టి వివాహమును జరుపవచ్చును; మరియు

(ఈ) వివాహమును జమ్మూ-కాశ్మీరు రాజ్యములో జరుపునెడల, యిరు పక్షకారులు ఈ చట్టము విస్తరించు రాజ్యక్షేత్రములలో అధివాసముగల భారతదేశ పౌరులై ఉండవలెను.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదములో ఏదేని జనజాతికి, సమాజమునకు, సముదాయమునకు లేక కుటుంబమునకు చెందిన వ్యక్తికి సంబంధించి "ఆచారము" అనగా రాజ్యప్రభుత్వము యిందుకు సంబంధించి రాజపత్రములో అధిసూచన ద్వారా, అట్టి జనజాతికి, సమాజమునకు, సముదాయమునకు, లేక కుటుంబమునకు చెందిన సభ్యులకు వర్తింపదగినదని నిర్దిష్టపరచెడు ఏదేని నియమము అని అర్థము:

అయితే, ఏదేని జనజాతికి, సమాజమునకు, సముదాయమునకు లేక కుటుంబమునకు చెందిన సభ్యులకు సంబంధించి-

(i) అట్టి నియమమును, దీర్ఘకాలముపాటు ఆ సభ్యులలో నిరంతరాయము గాను, ఏకరూపతతోను అందరు పాటించుచుండిరనియు;

(ii) అట్టి నియమము నిశ్చితమైనదనియు, అనుచితమైనది కాదనియు, లేక లోకనీతికి విరుద్ధముగ లేనిదనియు, మరియు

(iii) అట్టి నియమము, ఒక కుటుంబమునకు మాత్రమే వర్తించెడి దైనచో, దానిని పాటించుటను ఆ కుటుంబము మానుకొనియుండలేదనియు,

రాజ్యప్రభుత్వము తృప్తిచెందిననే తప్ప, అట్టి అధిసూచనను జారీచేయరాదు.

5. ఈ చట్టము క్రింద ఒక వివాహము జరుపుటకు సంకల్పించినపుడు, వివాహ పక్షకారులు ఆ విషయమును గురించిన నోటీసును, అట్టి నోటీసుయిచ్చు తేదీకి అవ్యవహితపూర్వము ఆ వివాహ పక్షకారులలో ఏ ఒకరైనను ముప్పది దినములకు తక్కువకాని కాలావధిపాటు ఏ జిల్లాలో నివసించుచుండిరో ఆ జిల్లా వివాహాధికారికి రెండవ అనుసూచిలో నిర్దిష్టపరచిన ప్రరూపములో వ్రాతమూలకముగా ఈయవలెను. సంకల్పిత వివాహ నోటీసు.

6. (1) వివాహాధికారి, 5వ పరిచ్ఛేదము క్రింద ఈయబడిన నోటీసులన్నింటిని తన కార్యాలయములోని రికార్డులతోపాటు ఉంచవలెను. నోటీసుల సరియైన నకళ్లను నమోదు చేయుటకుగాను విహితమైనదై వివాహ నోటీసు పుస్తకమనెడు పుస్తకములో అట్టి ప్రతి నోటీసుయొక్క సరియైన నకలును వెంటనే నమోదు కూడ చేయవలెను. అట్టి పుస్తకమును తనిఖీ చేయగోరు ఏ వ్యక్తికైనను, ఫీజులేకుండా యుక్తమైన అన్ని వేళలలో తనిఖీచేసుకొనుటకు అందుబాటులో ఉంచవలెను. వివాహ నోటీసు పుస్తకము మరియు ప్రకటన.

(2) వివాహాధికారి, అట్టి ప్రతియొక నోటీసు నకలును, తన కార్యాలయ ములో స్పష్టముగా కనిపించు చోట అతికించుట ద్వారా ప్రకటింపజేయవలెను.

(3) సంకల్పించిన వివాహ పక్షకారులలో ఏ ఒకరైనను 5వ పరిచ్ఛేదము క్రింద నోటీసు ఇచ్చిన జిల్లా వివాహాధికారియొక్క స్థానిక హద్దులలో స్థిరముగ నివసించుచుండనియెడల ఆ వివాహాధికారి, అట్టి పక్షకారు ఏ జిల్లా వివాహాధికారి యొక్క స్థానిక హద్దులలోపల స్థిరముగ నివసించుచున్నారో ఆ జిల్లా వివాహాధికారికి అట్టి నోటీసు నకలు నొకదానిని పంపించవలెను. అందు మీదట ఆ వివాహాధికారి తన కార్యాలయములో స్పష్టముగా కనిపించుచోట ఆ నకలును అతికింపజేయవలెను.

వివాహమునకు అభ్యంతరము.

7. (1) ఏదేని అట్టి నోటీసును 6వ పరిచ్ఛేదముయొక్క ఉపపరిచ్ఛేదము (2) క్రింద ప్రకటించిన తేదీనుండి ముప్పది దినములు ముగియులోపున ఆ వివాహము 4వ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచిన షరతులలో ఒక దానినిగాని, అంతకంటే ఎక్కువ షరతులనుగాని ఉల్లంఘించునను ఆధారముపై ఏ వ్యక్తియైనను ఆ వివాహమునకు అభ్యంతరము తెలుపవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద అట్లు అభ్యంతరము తెలిపియుండిననే తప్ప సంకల్పించిన వివాహమును గురించి ఏదేని అట్టి నోటీసును 6వ పరిచ్ఛేదముయొక్క ఉపపరిచ్ఛేదము (2) క్రింద ప్రకటించిన తేదీనుండి ముప్పది దినములు ముగిసిన పిమ్మట ఆ వివాహమును జరుపవచ్చును.

(3) వివాహాధికారి, అభ్యంతరము ఫలానిదని వివాహ నోటీసు పుస్తకములో వ్రాతమూలకముగా రికార్డుచేసి, అవసరమైనచో ఆ అభ్యంతరము తెలియజేయు వ్యక్తికి చదివి వినిపించి విశదీకరించవలెను, అందు అతడుగాని, అతని తరఫునగాని సంతకము చేయవలెను.

అభ్యంతరము అందిన పిమ్మట ప్రక్రియ.

8. (1) సంకల్పించిన వివాహమునకు 7వ పరిచ్ఛేదము క్రింద అభ్యంతరమును తెలియజేసినచో, వివాహాధికారి, ఆ అభ్యంతరమును గురించి పరిశీలనజరిపి అది ఆ వివాహమునకు ఆటంకము కాజాలదని తృప్తిచెందిననే తప్ప లేక అభ్యంతరము తెలిపిన వ్యక్తి దానిని ఉపసంహరించుకొనిననే తప్ప, ఆ వివాహమును జరుపరాదు. అయితే, వివాహాధికారి ఆ అభ్యంతరమును గురించి పరిశీలనజరిపి ఒక నిర్ణయమునకు వచ్చుటకు అభ్యంతరము తెలిపిన తేదీనుండి ముప్పది దినముల కంటె ఎక్కువ కాలము తీసుకొనరాదు.

(2) వివాహాధికారి అభ్యంతరమును సమర్థించి వివాహమును జరుపుటకు నిరాకరించినచో సంకల్పించిన వివాహ పక్షకారులలో ఎవరైనను, అట్లు నిరాకరించిన తేదీనుండి ముప్పది దినముల కాలావధిలోపల, ఏ జిల్లా న్యాయస్థానముయొక్క అధికారితాపరిధి స్థానిక హద్దులలోపల ఆ వివాహాధికారి కార్యాలయము ఉన్నదో ఆ జిల్లా న్యాయస్థానమునకు అపీలు చేసుకొనవచ్చును. అట్టి అపీలుపై, ఆ జిల్లా న్యాయస్థానపు నిర్ణయము అంతిమమైయుండును. ఆ వివాహాధికారి న్యాయ స్థానపు నిర్ణయానుసారము వ్యవహరించవలెను.

పరిశీలనలకు సంబంధించి వివాహాధికారి అధికారములు. 1908లో 5.

9. (1) 8వ పరిచ్ఛేదము క్రింద ఏదేని పరిశీలన నిమిత్తము, ఈ క్రింది విషయములకు సంబంధించి దావాను విచారణ చేయునపుడు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సివిలు న్యాయస్థానమునకుగల అధికారములన్నింటిని వివాహాధికారి కలిగియుండును, అవేవనగా:—

(ఏ) సాక్షులను సమనుచేసి, హాజరగునట్లుచేయుట మరియు వారిని ప్రమాణముచేయించి పరీక్షించుట;

(బీ) ప్రకటీకరించుట, తనఖీచేయుట;

(సీ) దస్తావేజులను తప్పనిసరిగా దాఖలుచేయించుట;

(డీ) అఫిడవిట్ల రూపమున సాక్ష్యమును స్వీకరించుట; మరియు

(ఈ) సాక్షులను పరీక్షించుటకుగాను కమీషనులను జారీచేయుట;

మరియు వివాహాధికారి సమక్షమునగల ఏదేని వర్యను, భారత శిక్షాస్మృతిలోని 193వ పరిచ్ఛేదముయొక్క భావములో ఒక న్యాయిక చర్యగా భావించవలెను. 1860లో 45.

విశదీకరణము:- సాక్ష్యమునిచ్చుటకుగాను ఎవరేని వ్యక్తిని హాజరగునట్లు చేయు నిమిత్తము వివాహాధికారికి సంబంధించిన జిల్లా స్థానిక హద్దులు అతని అధికారితా పరిధి స్థానిక హద్దులుగా ఉండును.

(2) సంకల్పించిన వివాహమునకు తెలిపిన అభ్యంతరము యుక్తమైనది కాదనియు, సద్భావపూర్వకముగ చేసినదికాదనియు వివాహాధికారికి తోచినచో, అతను అభ్యంతరము తెలిపిన వ్యక్తిమీద వేయి రూపాయలకు మించని నష్టపరిహార రూపమున ఖర్చులను విధించవచ్చును, మరియు సంకల్పించిన వివాహ పక్షకారులకు ఆ మొత్తమును పూర్తిగాగాని అందులో కొంత భాగమునుగాని ఇప్పించవచ్చును. మరియు ఖర్చులను గూర్చి అట్లు చేసిన ఏదేని ఉత్తరువును, ఏ జిల్లా న్యాయస్థానముయొక్క అధికారితాపరిధి స్థానిక హద్దులలోపల వివాహాధికారి కార్యాలయమున్నదో, ఆ జిల్లా న్యాయస్థానము ఇచ్చిన డిక్రీపలెనే అమలుపరచవచ్చును.

10. జమ్మూ-కాశ్మీరు రాజ్యములోని వివాహాధికారికి, ఆ రాజ్యములో సంకల్పించిన వివాహమును గురించి 7వ పరిచ్ఛేదము క్రింద అభ్యంతరమును తెలియ చేసినపుడు, ఆ వివాహాధికారి దానికి సంబంధించి తాను సబబని తలచునట్టి పరిశీలన జరిపిన పిమ్మట, అందుకు సంబంధించి ఏదేని సందేహము కలిగినపుడు అతడు ఆ వివాహమును జరుపరాదు. అయితే ఆ విషయమునకు సంబంధించి తాను సబబని తలచునట్టి కథనముతోపాటు రికార్డును కేంద్ర ప్రభుత్వమునకు పంపవలెను. కేంద్ర ప్రభుత్వము ఆ విషయమై తాను సబబని తలచునట్టి పరిశీలన జరిపిన మీదటను, అట్టి సలహానుపొందిన మీదటను, దానిపై తన నిర్ణయమును వ్రాతమూలకముగ వివాహాధికారికి తెలియజేయవలెను. వివాహాధికారి కేంద్రప్రభుత్వ నిర్ణయానుసారము వ్యవహరించవలెను.

వెలుపల ఉన్న వివాహాధికారికి అభ్యంతరము అందినపుడు ప్రక్రియ.

11. వివాహమును జరుపుటకు పూర్వము, పక్షకారులు మరియు ముగ్గురు సాక్షులు వివాహాధికారి సమక్షమున, ఈ చట్టమునకుగల మూడవ అనుసూచిలో నిర్దిష్టపరచిన ప్రరూపములో ఒక ప్రఖ్యానమునుచేసి సంతకముచేయవలెను. ఆ ప్రఖ్యానము మీద వివాహాధికారి ధ్రువీకరణ సంతకము చేయవలెను.

పక్షకారులచే మరియు సాక్షులచే ప్రఖ్యానము.

12. (1) వివాహమును వివాహాధికారి కార్యాలయములోగాని, అచ్చటి నుండి యుక్తమైన దూరములోపల వివాహ పక్షకారులు కోరునట్టి యితర స్థలములోగాని మరియు విహితపరచునట్టి షరతులపైనను అట్టి అదనపు ఫీజు చెల్లించిన మీదటను జరుపవచ్చును.

వివాహము జరుగు స్థలము మరియు పద్ధతి.

(2) వివాహమును వివాహ పక్షకారులు చేసుకొనదలచిన ఏ పద్ధతిలోనైనను జరుపవచ్చును:

అయితే, వివాహ పక్షకారులిరువురు ఒకరు మరొకరితో వారికి అర్థమగు ఏ భాషలోనైనను వివాహాధికారి మరియు ముగ్గురు సాక్షుల సమక్షములో:- "(ఏ) అను నేను (బీ) అను నిన్ను నా శాసనసమ్మతమైన భార్య (లేక భర్త)గా స్వీకరించు చున్నాను" అని చెప్పిననే తప్ప, వివాహము పూర్తి అయినట్లు కాదు మరియు వారి మధ్య వివాహబంధము ఏర్పడదు.

వివాహ సర్టిఫికేటు.

13. (1) వివాహమును జరిపినపుడు, వివాహాధికారి అందు నిమిత్తము తాను ఉంచునట్టి వివాహ సర్టిఫికేటు పుస్తకమనెడు పుస్తకమునందలి నాల్గవ అనుసూచిలో నిర్దిష్టపరచిన ప్రరూపములో ఆ వివాహమును గురించిన సర్టిఫికేటును నమోదు చేయవలెను. అట్టి సర్టిఫికేటుపై వివాహ పక్షకారులును, ముగ్గురు సాక్షులును సంతకము చేయవలెను.

(2) వివాహాధికారి వివాహ సర్టిఫికేటు పుస్తకములో సర్టిఫికేటును నమోదు చేసిన మీదట, ఈ చట్టము క్రింద వివాహము జరిగినదను సంగతికిని, సాక్షుల సంతకములకు సంబంధించిన అన్ని లాంఛనములు పాటింపబడినవన్న సంగతికిని ఆ సర్టిఫికేటు నిశ్చాయక సాక్ష్యముగా భావింపబడును.

మూడు మాసములలో వివాహము జరగనప్పుడు క్రొత్త నోటీసు.

14. 5వ పరిచ్ఛేదములో కోరిన విధముగా వివాహాధికారికి వివాహమును గురించి నోటీసు యిచ్చిన తేదీనుండి మూడు కాలెండరు మాసములలోపలగాని 8వ పరిచ్ఛేదము యొక్క ఉపపరిచ్ఛేదము (2) క్రింద అపీలుచేసినయెడల, అట్టి అపీలుపై జిల్లా న్యాయస్థాన నిర్ణయపు తేదీనుండి మూడు మాసములలోపలగాని, 10వ పరిచ్ఛేదము క్రింథ కేసు రికార్డును కేంద్ర ప్రభుత్వమునకు పంపినయెడల కేంద్రప్రభుత్వ నిర్ణయపు తేదీ నుండి మూడు మాసములలోపలగాని వివాహము జరగనప్పుడెల్లను ఆ నోటీసు మరియు దాని నుండి ఉత్పన్నమగు అన్ని యితర చర్యలు వ్యపగతమైపోయినట్లు భావింపబడును మరియు ఈ చట్టములో తెల్పిన రీతిలో క్రొత్త నోటీసును ఇచ్చునంతవరకు ఏ వివాహాధికారిగాని వివాహమును జరుపరాదు.

## అధ్యాయము 3.

## ఇతర పద్ధతులలో జరిగిన వివాహములను రిజిష్టరుచేయుట.

ఇతర పద్ధతు లలో జరిగిన వివాహములను రిజిష్టరు చేయుట. 1872లో 3.

15. ప్రత్యేక వివాహ చట్టము, 1872 క్రింద గాని, ఈ చట్టము క్రింద గాని జరిగిన వివాహముకానట్టి ఈ చట్ట ప్రారంభమునకు పూర్వముగాని, తరువాతగాని జరిగిన ఏ వివాహమునైనను ఈ క్రింది షరతులు నెరవేరినచో ఈ చట్టము విస్తరించునట్టి రాజ్యక్షేత్రములలోని వివాహాధికారి ఈ అధ్యాయము క్రింద రిజిస్టరు చేయవచ్చును, అవేవనగా:-

(ఏ) పక్షకారుల మధ్య వివాహ సంస్కారము జరిగియుండి, వారు అప్పటి నుండి భార్య భర్తలుగా కలిసియుండవలెను;

(బీ) రిజిస్టరుచేయు సమయమున వివాహ పక్షకారులిరువురిలో ఏ ఒకరికైనను ఒకరి కంటే ఎక్కువ మంది భర్తలుగాని భార్యలుగాని జీవించియుండరాదు;

(సీ) రిజిస్టరుచేయు సమయమున పక్షకారులలో ఏ ఒకరికైనను జడత్వము లేక ఉన్మత్తత ఉండరాదు;

(డీ) రిజిస్టరుచేయు సమయమునకు పక్షకారులకు ఇరువదియొక్క సంవత్సరముల వయస్సు నిండియుండవలెను;

(ఈ) పక్షకారులు వరుసకాని సంబంధముగలవారైయుండరాదు:

అయితే, ఈ చట్ట ప్రారంభమునకు పూర్వము జరిగిన వివాహము విషయములో ఈ షరతు పక్షకారులిరువురి మధ్య వివాహము జరుగుటకు వీలు కలిగించు ఏదేని శాసనమునకు, వారిలో ప్రతియొకరికి శాసనమువలె వర్తించెడు, ఏదేని ఆచారమునకు లేక వాడుకకు లోబడియుండును;

(ఎఫ్) వివాహమును రిజిస్ట్రరుచేయుటకుగాను, వివాహాధికారికి దరఖాస్తుచేసిన తేదీకి అవ్యవహితపూర్వము ముప్పది దినములకు తక్కువకాని కాలావధిపాటు పక్షకారులు ఆ వివాహాధికారియొక్క జిల్లాలో నివసించుచుండవలెను.

16. ఈ అధ్యాయము క్రింద తమ వివాహమును రిజిస్ట్రరుచేయుటకై వివాహ పక్షకారులిరువురును సంతకముచేసిన దరఖాస్తు అందినమీదట, వివాహాధికారి, విహిత రీతిలో దానిని గురించి పబ్లికు నోటీసునీయవలెను మరియు అభ్యంతరములు తెలుపుటకు ముప్పది దినముల కాలావధినొసగి ఆ కాలావధిలోపల అందిన ఏదేని అభ్యంతరమును ఆకర్ణించి, 15వ పరిచ్ఛేదములో పేర్కొనిన షరతులన్నియు నెరవేర్చబడినవని తృప్తిచెందినచో, వివాహ సర్టిఫికేటు పుస్తకమునందు, అయిదవ అనుసూచిలో నిర్దిష్టపరచిన ప్రరూపములో వివాహ సర్టిఫికేటును నమోదుచేయవలెను. అట్టి సర్టిఫికేటుపై వివాహ పక్షకారులును, ముగ్గురు సాక్షులును సంతకముచేయవలెను.

రిజిస్ట్రరు చేయుటకు ప్రక్రియ.

17. ఈ అధ్యాయము క్రింద వివాహమును రిజిస్ట్రరుచేయుటకు నిరాకరించుచు వివాహాధికారిచేయు ఏదేని ఉత్తరువువలన వ్యథితుడైన ఏ వ్యక్తియైనను ఉత్తరువు తేదీ నుండి ముప్పది దినములలోపల, ఏ జిల్లా న్యాయస్థానముయొక్క అధికారితాపరిధి స్థానిక హద్దులలో వివాహాధికారి కార్యాలయము ఉన్నదో ఆ జిల్లా న్యాయస్థానమునకు ఆ ఉత్తరువుపై అపీలు చేసుకొనవచ్చును. అట్టి అపీలుపై జిల్లా న్యాయస్థానపు నిర్ణయము అంతిమమైయుండును. ఏ వివాహాధికారికి దరఖాస్తు చేయడమైనదో ఆ వివాహాధికారి అట్టి నిర్ణయానుసారము వ్యవహరించవలెను.

16వ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువులపై అపీళ్లు.

18. 24వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లోని నిబంధనలకులోబడి, ఈ అధ్యాయము క్రింద వివాహ సర్టిఫికేటు పుస్తకములో వివాహ సర్టిఫికేటును అంతిమముగా నమోదుచేసినయెడల, అట్లు నమోదుచేసిన తేదీనుండి ఆ వివాహమును ఈ చట్టము క్రింద జరిగిన వివాహముగా భావించవలెను. ఆ వివాహ సంస్కారము జరిగిన తేదీ తర్వాత పుట్టిన పిల్లలందరిని (వారి పేర్లను కూడ వివాహ సర్టిఫికేటు పుస్తకములో నమోదుచేయవలెను.) అన్ని విధములుగను, ఎల్లప్పుడును వారి తల్లిదండ్రుల ఔరస సంతానమైనట్లుగనే భావించవలెను:

ఈ అధ్యాయము క్రింద వివాహమును రిజిస్ట్రరుచేయుట వలన ప్రభావము.

అయితే, ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు, అట్టి పిల్లలకు ఈ చట్టమును చేయకుండినయెడల వారు తమ తల్లిదండ్రుల ఔరస సంతానము కారనుకారణమున తమ తల్లిదండ్రులదికానట్టి ఆస్తిలో, లేక ఆస్తికి ఏ హక్కులను కలిగియుండుటకు లేదా పొందుటకు అర్హతయుండెడిదికాదో, ఆ హక్కులను అట్టి ఏ సందర్భములో నైనను వారికి కలుగజేయునదిగా అన్వయింపరాదు.

## అధ్యాయము 4.

## ఈ చట్టము క్రింది వివాహముయొక్క పరిణామములు.

19. హిందూ, బౌద్ధ, సిక్కు లేక జైనమతమును అవలంబించిన ఒక అవిభక్త కుటుంబములోని ఎవరేని సభ్యుని వివాహము ఈ చట్టము క్రింద జరిగినప్పుడు అట్టి కుటుంబము నుండి అతడు వేరుపడినట్లు భావించవలెను.

అవిభక్త కుటుంబములోని సభ్యుని మీద వివాహముయొక్క ప్రభావము.

20. ఈ చట్టము క్రింద వివాహము జరిగిన ఏ వ్యక్తియైనను, 19వ పరిచ్ఛేదములోని నిబంధనలకులోబడి, కుల నిరర్హతల తొలగింపు చట్టము, 1850 వర్తించునట్టి వ్యక్తి ఏదేని ఆస్తి విషయములో ఉత్తరాధికారపు హక్కుకు సంబంధించి ఉన్న హక్కులనే కలిగియుండును, మరియు అవే నిరర్హతలకులోబడియుండును.

హక్కులకును నిరర్హతలకును ఈ చట్టము వలన భంగము కలుగకుండుట 1850లో 21.

ఈ చట్టము క్రింద వివాహము చేసు కొన్న పక్షకారుల ఆస్తికి ఉత్తరాధికారము 1925లో 39.

21. కొన్ని సమాజములలోని సభ్యులకు వర్తించు విషయములో భారత ఉత్తరాధికార చట్టము, 1925లో ఏ నిర్బంధనలున్నప్పటికిని, ఈ చట్టము క్రింద వివాహము జరిగిన ఎవరేని వ్యక్తియొక్క ఆస్తికిని అట్టి వివాహము వలన కలిగిన సంతానముయొక్క ఆస్తికిని ఉత్తరాధికారమును పైన పేర్కొనిన చట్టములోని నిబంధనల ప్రకారము క్రమబద్ధముచేయవలెను, మరియు ఈ పరిచ్ఛేదము నిమిత్తము ఆ చట్టము లోని భాగము 5 యొక్క అధ్యాయము 3 మరణ శాసనరహిత పార్సీలకు ప్రత్యేక నియమములను అందునుండి వదలివేసిన ఎట్లో అట్లే ఆ చట్టము అమలుకలిగియుండును.

కొన్ని సంసర్గములలో ప్రత్యేక నిబంధన.

21ఏ. హిందూ, బౌద్ధ, సిక్కు లేక జైనమతమును అవలంబించిన ఏ వ్యక్తి యైనను హిందూ, బౌద్ధ, సిక్కు లేక జైనమతమును అవలంబించిన వ్యక్తితో ఈ చట్టము క్రింద వివాహము జరిగినయెడల 19వ పరిచ్ఛేదము మరియు 21వ పరిచ్ఛేదము వర్తించవు మరియు 20వ పరిచ్ఛేదము కూడా నిరర్హత కలిగించుటకు సంబంధించినంతమేరకు వర్తించదు.

## అధ్యాయము 5.

## దాంపత్య హక్కుల పున:స్థాపన మరియు న్యాయిక వేర్పాటు.

దాంపత్య హక్కుల పున:స్థాపన.

22. భర్త భార్యతో కలిసియుండుటగాని, భార్య భర్తతో కలిసియుండుటగాని, యుక్తమైన కారణములేకుండ మానుకొనినప్పుడు వ్యథిత పక్షకారు, దాంపత్య హక్కుల పునస్థాపనకొరకై జిల్లా న్యాయస్థానమునకు అర్జీద్వారా దరఖాస్తుపెట్టుకొనవచ్చును, అట్టి అర్జీలో తెలిపిన విషయములు యదార్థమనియు, ఆ దరఖాస్తు మంజూరు చేయకుండుటకు శాసనబద్ధ ఆధారమేదియులేదనియు, న్యాయస్థానమునకు రూఢియైన మీదట అది తదనుసారముగా దాంపత్య హక్కుల పున:స్థాపనకై డిక్రీని ఈయవచ్చును.

విశదీకరణము:- కలిసియుండుట మానుకొనుటకు యుక్తమైన కారణము ఉన్నదా అను ప్రశ్న ఏర్పడినపుడు, యుక్తమైన కారణము ఉన్నదని రుజువుపరచు భారము కలిసియుండుట మానుకొనిన వ్యక్తిపై ఉండును.

న్యాయిక వేర్పాటు.

23. (1) భర్తగాని, భార్యగాని-

(ఏ) విడాకులకై అర్జీని సమర్పించుకొనదగు ఆధారములుగా 27వ పరిచ్ఛేదముయొక్క ఉపపరిచ్ఛేదము (1), ఉపపరిచ్ఛేదము (1ఏ)లలో నిర్దిష్టమైన ఆధారములలో దేనిపైనను; లేక

(బీ) దాంపత్య హక్కుల పున:స్థాపనకొరకైన డిక్రీని పాటించలేదను ఆధారముపై న్యాయిక వేర్పాటుకై అర్జీని జిల్లా న్యాయస్థానమునకు సమర్పించుకొన వచ్చును.

అట్టి అర్జీలో తెలిపిన విషయములు యదార్థమనియు, ఆ దరఖాస్తును మంజూరుచేయకుండుటకు శాసనబద్ధ ఆధారమేదియులేదనియు న్యాయస్థానమునకు రూఢియైనమీదట, అది తదనుసారముగా న్యాయిక వేర్పాటుకై డిక్రీని ఈయవచ్చును.

(2) న్యాయస్థానము న్యాయిక వేర్పాటుకు డిక్రీని ఒసగినయెడల, ఆ తరువాత అర్జీదారుకు ప్రత్యర్థితో దాంపత్యముచేయు బాధ్యత ఉండదు, కాని, వారిరువురిలో ఎవరైనను అర్జీద్వారా దరఖాస్తు పెట్టుకొనినచో, అట్టి అర్జీలో తెలిపిన విషయములు యదార్థమని న్యాయస్థానమునకు రూఢిఅయినమీదట ఆ డిక్రీని తోసివేయుట న్యాయము, సహేతుకము అని తలచుచో, ఆ డిక్రీని న్యాయస్థానము తోసివేయ వచ్చును.

## అధ్యాయము 6.

## వివాహము రద్దగుట, మరియు విడాకులు.

24. (1) ఈ చట్టము క్రింద జరిపిన ఏ వివాహమైనను- ప్రభావశూన్య వివాహములు.

(i) 4వ పరిచ్ఛేదము యొక్క ఖండములు (ఏ), (బీ), (సీ) మరియు (డీ)లలో నిర్దిష్టపరచిన షరతులలో దేనినైనను నెరవేర్చనిచో; లేక

(ii) వివాహ సమయమునను, దావావేయు సమయమునను, ప్రత్యర్థి నపుంసకుడైనచో-

ప్రభావశూన్యమైనదగును, మరియు వివాహపు ఇరు పక్షకారులలో ఒకరు అన్య పక్షకారుపై అర్జీ సమర్పించిన మీదట రద్దు-డిక్రీ ద్వారా ఆ వివాహము ప్రభావశూన్యమైనదని ప్రఖ్యానించవచ్చును.

(2) ఈ పరిచ్ఛేదములోనున్నదేదియు, 18వ పరిచ్ఛేదపు భావములో ఈ చట్టము క్రింద జరిపినట్లు భావించిన ఏ వివాహమునకైనను వర్తించదు. కాని అధ్యాయము 3 క్రింద ఏదేని అట్టి వివాహమును 15వ పరిచ్ఛేదములో (ఏ) నుండి (ఈ) వరకుగల ఖండములలో నిర్దిష్టపరచిన షరతులలో దేనినైనను ఉల్లంఘించి రిజిష్టరుచేసినచో, అ రిజిస్ట్రేషనుకు ఎట్టి ప్రభావము ఉండదని ప్రఖ్యానించవచ్చును:

అయితే, 17వ పరిచ్ఛేదము క్రింద అపీలుచేయబడి జిల్లా న్యాయస్థానపు నిర్ణయము అంతిమమైనదైనయెడల అట్టి ఏ కేసులోనైనను అట్టి ప్రఖ్యానమును దేనిని చేయరాదు.

25. ఈ చట్టము క్రింద జరిపిన ఏ వివాహమైనను,- ప్రభావశూన్య కరణీయ వివాహములు.

(i) వివాహ నిషేకమునకు ప్రత్యర్థి బుద్ధిపూర్వకముగ నిరాకరించుట మూలముగ వివాహ నిషేకము కాకున్నచో; లేక

(ii) వివాహ కాలము నాటికి అర్జీదారువలన కాక మరొక వ్యక్తివలన ప్రత్యర్థి గర్భవతియైయున్నచో; లేక

(iii) వివాహ పక్షకారులలో ఎవరి సమ్మతినైనను, భారత కాంట్రాక్టు చట్టము, 1872లో నిర్వచించిన రీతిగా పీడించిగాని, కపటముతోగాని పొందియున్నచో- 1872లో 9

ప్రభావశూన్యకరణీయమైనదగును, దానిని రద్దు-డిక్రీద్వారా రద్దు చేయవచ్చును:

అయితే ఖండము (ii)లో నిర్దిష్టపరచిన కేసులో-

(ఏ) అర్జీలో చెప్పబడిన సంగతులను గూర్చి అర్జీదారుకు వివాహ కాలమున తెలియకుండెననియు;

(బీ) వివాహమైన తేదీనుండి ఒక సంవత్సరములోపల చర్యలు తేబడిన వనియు; మరియు

(సీ) డిక్రీకి ఆధారములున్నవని అర్జీదారు కనుగొనినప్పటి నుండీ అర్జీ దారు సమ్మతితో సంభోగము జరుగలేదనియు,

న్యాయస్థానమునకు రూఢియైననే తప్ప, డిక్రీని ఈయరాదు:

అంతేకాకుండ ఖండము (iii) లో నిర్దిష్టపరచిన కేసులో-

(ఏ) పీడించుట ఆగిపోయిన తరువాత లేక సందర్భానుసారముగ కపటమును కనుగొనిన తరువాత, ఒక సంవత్సరములోపల చర్యలుతేబడనిచో; లేక

(బీ) పీడించుట ఆగిపోయిన తరువాత, లేక సందర్భానుసారముగ, కపటమును కనుగొనిన తరువాత, అర్జీదారు ఆ వివాహపు అన్యపక్షకారుతో భర్తగా, లేక భార్యగా, తన సంపూర్ణ సమ్మతితో కాపురము చేసియుండినచో-

న్యాయస్థానము డిక్రీని ఈయరాదు.

ప్రభావశూన్య మైన మరియు ప్రభావశూన్య కరణీయమైన వివాహము ద్వారా కలిగిన సంతానపు ఔరసత్వము.

26. (1) 24వ పరిచ్ఛేదము క్రింద ఏదేనివివాహము ప్రభావశూన్యమైనప్పటికిని అట్టి వివాహమువలన కలిగి ఆ వివాహము చెల్లెడిదై యుండినచో ఔరస సంతానమై యుండెడి ఏ బిడ్డయైనను వివాహ శాసనముల (సవరణ) చట్టము, 1976 ప్రారంభ మగుటకు పూర్వము జన్మించినను, తరువాత జన్మించినను, ఆ వివాహ విషయమున ఈ చట్టము క్రింద రద్దు-డిక్రీని ఇచ్చినను ఈయకున్నను, ఈ చట్టము క్రింద అర్జీపై కాకుండ అన్యథా ఆ వివాహము ప్రభావశూన్యమైనదని నిర్ణయించినను, నిర్ణయింప కున్నను ఔరస సంతానమగును.

(2) 25వ పరిచ్ఛేదము క్రింద ప్రభావశూన్యకరణీయమైన వివాహము విషయములో రద్దు-డిక్రీని ఇచ్చినను, ఆ డిక్రీ తేదీన ఆ వివాహమును రద్దుచేయుటకు బదులు విచ్ఛేదము చేసియుండినచో ఆ వివాహ పక్షకారులకు ఔరస సంతానమై యుండెడి ఏ బిడ్డనైనను ఆ డిక్రీ ఇచ్చుటకు పూర్వము జన్మించినను, లేక గర్భస్థముగా ఉన్నను, రద్దు-డిక్రీ ఇచ్చినప్పటికిని వారి ఔరస సంతానముగనే భావించవలెను.

(3) ప్రభావశూన్యమైనట్టి లేక 25వ పరిచ్ఛేదము క్రింద రద్దు-డిక్రీ ద్వారా రద్దుచేసినట్టి వివాహము వలన కలిగిన ఏ బిడ్డకు ఈ చట్టముచేయనిచో ఆ బిడ్డ తన తల్లిదండ్రుల ఔరస సంతానముకాదను కారణమున తన తల్లిదండ్రులదికాకుండ. ఎవరేని వ్యక్తికిచెందిన ఆస్తిలో, లేక ఆస్తికి ఏ హక్కులను కలిగియుండుటకు లేదా పొందుటకు అర్హతయుండెడిదికాదో ఆ హక్కులను ఏ సందర్భములోనైనను ఉప పరిచ్ఛేదము (1) లేక (2)లో ఉన్నదేదియు ఆ బిడ్డకు కలుగజేయునదిగా అన్వయింప రాదు.

విడాకులు.

27. (1) ఈ చట్టము యొక్క నిబంధనలకును, వాటి క్రింద చేసిన నియమా వళికినిలోబడి, భర్తగాని, భార్యగాని, ఈ క్రింది ఏ ఆధారముపైనైనను విడాకుల కొరకు అర్జీని జిల్లా న్యాయస్థానమునకు సమర్పించవచ్చును ప్రత్యర్థి,-

(ఏ) వివాహము జరిగిన తరువాత తన భార్యగానట్టి, లేక తన భర్తగానట్టి ఎవరేని వ్యక్తితో ఇచ్ఛాపూర్వకముగా సంభోగించుట; లేక

(బీ) అర్జీ సమర్పించుటకు అవ్యవహిత పూర్వము నిరంతరముగా రెండు సంవత్సరములకు తగ్గని కాలముపాటు అర్జీదారును విడిచిపెట్టుట; లేక

1860లో 45.

(సీ) భారత శిక్షాస్మృతిలో నిర్వచించిన రీతిగా ఒక అపరాధమునకై ఏడు సంవత్సరములు, లేక అంతకంటే ఎక్కువ కాలముపాటు కారావాస శిక్ష అనుభవించు చుండుట;

(డీ) వివాహము జరిగిన పిమ్మట, అర్జీదారుపట్ల క్రూరముగ ప్రవర్తిం చుట; లేక

(ఈ) మతిస్థిమితము లేకుండుట లేక నయముకాజాలనంతగా ఉండుట లేక ప్రత్యర్థితో అర్జీదారు కాపురము చేయవచ్చునని సహేతుకముగా తలచుటకు వీలు లేనంతటి మనోవైకల్యమునకు నిరంతరముగా లేదా అప్పుడప్పుడు గురియగుట.

<u>విశదీకరణము</u>:- ఈ ఖండములో,-

(ఏ) "మనోవైకల్యము" అనగా మానసికమైన జబ్బు, అ[illegible]న లేదా అసంపూర్ణమగు మనోవికాసము, చిత్తచాంచల్యము, లేక మానసికమైన ఇతర వైకల్యము లేదా అశక్తత అని అర్థము, మరియు ఇందు మనోభాజనము చేరియుండును;

(బీ) "చిత్తచాంచల్యము" అనగా వైద్య చికిత్స అవసరమైనదైనను, కాకున్నను లేక వైద్య చికిత్సకు లొంగునది అయినను కాకున్నను, (బుద్ధిమాంద్యము అందు చేరియున్నను, చేరకున్నను) అతిగా కలహించునట్టి లేక విపరీతముగా బాధ్యతారహితమైనట్టి ప్రవర్తనగా పరిణమించు మానసికమైన నిరంతర వైకల్యము లేదా అశక్తత అని అర్థము; లేక

(ఎఫ్) సంక్రామక సుఖరోగమునకు గురియగుట; లేక

(జీ) కుష్ఠువ్యాధికి గురియగుట, ఆ వ్యాధి అర్జీదారు నుండి అంటుకొని యుండకపోవుట; లేక

(హెచ్) జీవించియున్నదో సహజముగా ఆ సంగతిని గూర్చి వినియుండెడి వ్యక్తులు ఏడు సంవత్సరముల లేక అంతకు మించిన కాలముపాటు ప్రత్యర్థి అట్లు జీవించియుండెనని వినియుండకుండుట.

<u>విశదీకరణము</u>:- ఈ ఉపపరిచ్ఛేదములో "విడిచిపెట్టుట" అనగా అర్జీదారు వివాహము చేసుకొనిన వ్యక్తి యుక్తమైన కారణము లేకుండను, అర్జీదారు సమ్మతి లేకుండను లేక అర్జీదారు ఇష్టమునకు వ్యతిరేకముగాను అర్జీదారును విడిచిపెట్టుట అని అర్థము, మరియు ఇందు అర్జీదారు వివాహము చేసుకొనిన వ్యక్తి అర్జీదారును బుద్ధిపూర్వకముగా ఉపేక్షచేయుట చేరియుండును. ఈ పదముయొక్క వ్యాకరణ రూపాంతరములను, సజాతీయ పదబంధములను తదనుసారముగా అన్వయించవలెను.

(1ఏ) ఈ క్రింది ఆధారములలో దేనిపైనైనను భార్యకూడా విడాకులకై అర్జీని జిల్లా న్యాయస్థానమునకు సమర్పించవచ్చును,-

(i) భర్త, వివాహానంతరము మానభంగము, పుంమైథునము లేక పశుగమనము చేసియుండుట;

(ii) హిందూ దత్తతల మరియు భరణ-పోషణముల చట్టము, 1956 1956లో 78.
యొక్క 18వ పరిచ్ఛేదము క్రింది దావాలోగాని, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 1974లో 2.
యొక్క 125వ పరిచ్ఛేదము క్రింది, (లేక దాని స్థానమునందుండిన క్రిమినలు 1898లో 5.
ప్రక్రియా స్మృతి, 1898 యొక్క 488వ పరిచ్ఛేదము క్రింది) చర్యలలో గాని భార్యకు ఆమె వేరుగా ఉంటూ ఉండినను, భరణమును అధినిర్ణయించుచు భర్తపై డిక్రీగాని, సందర్భానుసారముగ ఉత్తరువుగాని ఇచ్చియుండి, మరియు అట్టి డిక్రీగాని, ఉత్తరువుగాని ఇచ్చియుండినప్పటినుండి ఒక సంవత్సరము లేదా అంతకు మించిన కాలము వరకు ఆ దంపతులు తిరిగి కలసి కాపురము చేయకుండుట.

(2) ఈ చట్టముయొక్క నిబంధనలకును, వాటి క్రింద చేసిన నియమావళికిని లోబడి, ప్రత్యేక వివాహ (సవరణ) చట్టము, 1970 ప్రారంభమగుటకు పూర్వము జరిపినదైనను పిమ్మట జరిపినదైనను - ఆ వివాహముయొక్క ఇరు పక్షకారులలో ఎవరైనను ఈ క్రింది ఏదేని ఆధారముపై విడాకులకొరకు అర్జీని జిల్లా న్యాయస్థానమునకు సమర్పించవచ్చును.

(i) ఆ దంపతులు పక్షకారులుగా ఉండిన చర్యలో న్యాయిక వేర్పాటుకు డిక్రీ ఇచ్చిన తరువాత ఒక సంవత్సరము లేక అంతకు మించిన కాలము వరకు వారు తిరిగి కలిసి కాపురము చేయకుండుట; లేక

(ii) ఆ దంపతులు పక్షకారులుగ ఉండిన చర్యలో దాంపత్య హక్కుల పున:స్థాపనకు డిక్రీ ఇచ్చిన తరువాత ఒక సంవత్సరము లేక అంతకు మించిన కాలము వరకు వారి మధ్య దాంపత్య హక్కుల పున:స్థాపన జరుగకుండుట.

**విడాకుల చర్యలలో ప్రత్యామ్నాయ పరిహారము.**

27ఏ. విడాకుల డిక్రీద్వారా వివాహ విచ్ఛేదనమునకై సమర్పించిన అర్జీపై, ఈ చట్టము క్రింద ఏదేని చర్యలో 27వ పరిచ్ఛేదములోని ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (హెచ్)లో పేర్కొనిన ఆధారముపై అర్జీపెట్టుకొనినప్పుడు తప్ప, ఆ కేసు పరిస్థితుల దృష్ట్యా విడాకులకు బదులుగా న్యాయిక వేర్పాటుకు డిక్రీని ఇచ్చుట న్యాయమని తాను తలచినయెడల, న్యాయస్థానము అట్టి డిక్రీని ఈయవచ్చును.

**పరస్పర సమ్మతితో విడాకులు.**

28. (1) ఈ చట్టముయొక్క నిబంధనలకును, వాటి క్రింద చేసిన నియమావళికిని లోబడి, దంపతులిరువురు, తాము ఒక సంవత్సరము, లేక అంతకు మించిన కాలము నుండి వేరువేరుగా ఉంటున్నామనియు, కలసి కాపురము చేయలేకపోయినామనియు, వివాహమును విచ్ఛేదనము చేయవలెనని పరస్పర అంగీకారమునకు వచ్చినామనియు తెలిపి ఈ ఆధారముపై విడాకుల డిక్రీద్వారా వివాహ విచ్ఛేదనము కోరుచూ సంయుక్తముగా అర్జీని జిల్లా న్యాయస్థానమునకు సమర్పించుకొనవచ్చును.

(2) దంపతులు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశించిన అర్జీని సమర్పించిన తేదీ తరువాత ఆరు మాసములకు ముందుగా కాకుండను, పదునెనిమిది మాసములు దాటకుండ నుచేసిన విజ్ఞప్తిపై దంపతుల విన్నపముల నాకర్ణించి తాను సబబని తలచు విచారణను జరిపిన పిమ్మట, ఈ చట్టము క్రింద వివాహము జరిగినదనియు, ఆ అర్జీలో చెప్పిన విషయములు యదార్థమైనవనియు తనకు రూఢియైన మీదట, ఆలోగా అర్జీని ఉపసంహరించుకొననిచో, డిక్రీ తేదీనుండి ఆ వివాహము విచ్ఛిన్నమైనదని ప్రఖ్యానించుచు జిల్లా న్యాయస్థానము విడాకుల డిక్రీని ఈయవలెను.

**వివాహమైన మొదటి ఒక సంవత్సరము లోగా విడాకుల కొరకైన అర్జీలపై నిర్బంధన.**

29. (1) వివాహ సర్టిఫికేటు పుస్తకములో వివాహ సర్టిఫికేటు నమోదైన తేదీ నుండి విడాకులకొరకు అర్జీని సమర్పించు తేదీనాటికి ఒక సంవత్సరము గడిచి యుండిననే తప్ప, అట్టి ఏ అర్జీనిగాని, జిల్లా న్యాయస్థానమునకు సమర్పించరాదు:

అయితే, జిల్లా న్యాయస్థానమునకు దరఖాస్తుపెట్టిన మీదట, అర్జీదారుకు అసాధారణమైన కష్టము కలిగించునవిగా లేక ప్రత్యర్థియందు అసాధారణమైన దుర్వర్తనము చూపునవిగా కేసు పరిస్థితులు ఉన్నవను ఆధారముపై, వివాహమైన తేదీనుండి ఒక సంవత్సరము గడవక పూర్వమే ఆ అర్జీ సమర్పణను న్యాయస్థానము అనుమతించవచ్చును. కాని, కేసును గురించి తప్పుడు సమాచారమునిచ్చి లేక దాని స్వభావమును మరుగుపరచి అర్జీని సమర్పించుటకు అర్జీదారు అనుమతిని పొంది యుండెనని జిల్లా న్యాయస్థానమునకు ఆ అర్జీని ఆకర్ణించినపుడు తోచినయెడల జిల్లా న్యాయస్థానము డిక్రీని ఇచ్చుచో, వివాహము జరిగిన తేదీనుండి ఒక సంవత్సరము ముగియువరకు ఆ డిక్రీ అమలులోనికి రాదను షరతుతో ఈయవచ్చును, లేక ఆ అర్జీని సమర్పించుచూ రుజువైన సంగతులపైగాని, సారత: అవే సంగతులపైగాని అట్టి ఒక సంవత్సరము ముగిసిన తరువాత మరొక అర్జీని సమర్పించుటకు ఎట్టి భంగము లేకుండ, ఆ అర్జీని కొట్టివేయవచ్చును.

(2) ; వివాహమైన తేదీనుండి ఒక సంవత్సరము ముగియుటకు పూర్వమే విడాకులకొరకు అర్జీని సమర్పించుటకై అనుమతిని కోరుచు ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏదేని దరఖాస్తును పరిష్కరముచేయుటలో, ఆ వివాహమువలన కలిగిన సంతానపు హితమును మరియు అట్టి ఒకసంవత్సరము ముగియులోపల పక్షకారుల మధ్య ఖఖ్యత

ఏర్పడుట సంభవమా కాదా అను విషయమును జిల్లా న్యాయస్థానము దృష్టి యందుంచుకొనవలెను.

30. విడాకుల డిక్రీ ద్వారా వివాహ విచ్ఛేదనము జరిగి, ఆ డిక్రీపై అపీలు చేయుటకు హక్కులేనపుడుగాని, అటువంటి అపీలుచేయుటకు హక్కు ఉండి అపీలు సమర్పించకుండగనే అపీలుచేయు కాలము ముగిసినపుడుగాని, అపీలును సమర్పించి దానిని కొట్టివేసినపుడుగాని వివాహ పక్షకారులిరువురిలో ఎవరైనను మరల వివాహము చేసికొనవచ్చును.

విడాకులు పొందిన వ్యక్తులు మరల వివాహమును ఎప్పుడు చేసు కొనవచ్చును.

## అధ్యాయము 7.

## అధికారిత మరియు ప్రక్రియ.

31. (1) అధ్యాయము 5 లేదా అధ్యాయము 6 క్రింద ప్రతి అర్జీని, ఏ జిల్లా న్యాయస్థానముయొక్క ఆరంభిక సివిలు అధికారిత స్థానిక హద్దులలో–

అర్జీని ఏ న్యాయ స్థానములో సమర్పించ వలెను.

(i) వివాహము జరిగినదో; లేక

(ii) అర్జీని సమర్పించు సమయమున, ప్రత్యర్థి నివసించుచుండునో; లేక

(iii) కడపటిసారిగ వివాహ పక్షకారులు కలిసి నివసించిరో; లేక

(iv) అర్జీని సమర్పించు సమయమున ప్రత్యర్థి ఈ చట్టము వర్తించు రాజ్యక్షేత్రముల వెలుపల నివసించుచున్నయెడల, లేక అతడు జీవించియుండియున్నచో సహజముగా అతని జాడను గూర్చి వినియుండెడి వ్యక్తులు ఏడు సంవత్సరములు లేదా అంతకెక్కువ కాలముపాటు అతడు జీవించియున్నట్లు వినియుండనట్లయితే, అర్జీని సమర్పించు సమయమున అర్జీదారు నివసించుచుండునో,

ఆ జిల్లా న్యాయస్థానమునకు సమర్పించవలెను.

(2) ఉప పరిచ్ఛేదము (1) క్రింద న్యాయస్థానము వినియోగించదగు ఏదేని అధికారితకు భంగము కలుగకుండ, జిల్లా న్యాయస్థానము ఈ ఉపపరిచ్ఛేదమును పురస్కరించుకొని ఈ చట్టము విస్తరించు రాజ్యక్షేత్రములలో అధివాసము కలిగియున్న భార్య వివాహపు రద్దు లేక విడాకులకొరకై సమర్పించు అర్జీని–ఆమె సదరు రాజ్య క్షేత్రములలో నివసించుచు అట్టి అర్జీని సమర్పించుటకు అవ్యవహిత పూర్వము సాధారణముగ మూడు సంవత్సరముల కాలావధిపాటు అచ్చట నివసించుచుండినచో మరియు భర్త సదరు రాజ్యక్షేత్రముల నివాసి కాకున్నచో–గ్రహించవచ్చును.

32. (1) అధ్యాయము 5, లేదా అధ్యాయము 6 క్రింది ప్రతి అర్జీలోను, అందు కోరిన పరిహారమునకు ఆధారభూతములైన సంగతులను, కేసు స్వభావమును బట్టి వీలగునంత స్పష్టముగా తెలుపవలెను, అర్జీదారుకు, వివాహ అన్యపక్షకారుకు మధ్య లాలూచీ ఏదియు జరుగలేదని కూడ తెలుపవలెను.

అర్జీలలోని విషయములు వాటి సత్యాపనము.

(2) దావాపత్రములను శాసన ప్రకారము సత్యాపనము చేయవలసిన రీతిలో అర్జీదారుగాని, మరొక సమర్థ వ్యక్తిగాని అట్టి ప్రతి అర్జీలోని విషయములను సత్యాపనము చేయవలెను, ఆకర్ణన సమయమున వాటిని సాక్ష్యముగా ఉపయోగించ వచ్చును.

33. (1) ఈ చట్టము క్రింది ప్రతి చర్యను గుట్టుగా జరుపవలెను, అట్టి ఏదేని చర్యకు సంబంధించి ఉన్నత న్యాయస్థానపు లేక సర్వోన్నత న్యాయస్థానపు తీర్పును ఆ న్యాయస్థానపు పూర్వ అనుజ్ఞతో ముద్రించుట, లేక ప్రచురించుట తప్ప, అట్టి చర్యకు సంబంధించిన ఏ విషయమునైనను, ఏ వ్యక్తియైనను ముద్రించుట లేక ప్రచురించుట శాసనసమ్మతముకాదు.

చర్యలను గుట్టుగా జరుపవలసి యుండుట కానిని ముద్రించ రాదు లేక ప్రచురించ రాదు.

(2) ఉపపరిచ్ఛేదము (1)లోని నిబంధనలను ఉల్లంఘించి ఏ వ్యక్తియైనను ఏదేని విషయమును ముద్రించినచో, లేక ప్రచురించినచో అతడు వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడును.

డిక్రీలను ఇచ్చుటలో న్యాయ స్థానపు కర్తవ్యము

34. (1) అధ్యాయము 5, లేదా అధ్యాయము 6 క్రింది ఏ చర్యలోనైనను, ప్రతివాదము ఉన్నను లేకున్నను–

(ఏ) పరిహారము ఇచ్చుటకు ఏదేని ఆధారము ఉన్నదనియు;

(బీ) 27వ పరిచ్ఛేదముయొక్క ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (ఏ)లో నిర్దిష్టపరచిన ఆధారముపై అర్జీ ఉన్నయెడల, అందులో పేర్కొనిన సంభోగము విషయమున అర్జీదారు ఏ రీతిగనూ సహకరించిగాని, మౌనానుకూలత జూపిగాని, క్షమించిగాని ఉండలేదనియు లేక అర్జీకి ఆధారము క్రూర ప్రవర్తనము అయినయెడల, అర్జీదారు ఆ క్రూర ప్రవర్తనమును ఏ రీతిగనూ క్షమించలేదనియు; మరియు

(సీ) పరస్పర సమ్మతి ఆధారముగా విడాకులను కోరినప్పుడు, అట్టి సమ్మతిని బలప్రయోగముతో, కపటముతో, లేక అనుచితమైన ఒత్తిడితో పొందలేదనియు;

(డీ) ప్రత్యర్థితో లాలూచిపడి అర్జీని సమర్పించలేదనియు, లేదా అట్లు ఆ వ్యవహారమును నడిపించుటలేదనియు; మరియు

(ఈ) చర్యలను ప్రారంభించుటలో అనావశ్యకమైన లేక అనుచితమైన జాప్యము ఏదియు జరుగలేదనియు; మరియు

(ఎఫ్) పరిహారము మంజూరు చేయకుండుటకు ఇతర శాసనబద్ధ ఆధార మేదియు లేదనియు,

న్యాయస్థానము అభిప్రాయపడినచో, అపుడు, అట్టి సందర్భములో మాత్రమే న్యాయ స్థానము తదనుసారముగా అట్టి పరిహారమునొసగు డిక్రీ ఈయవలెను, అన్యథా చేయరాదు.

(2) ఈ చట్టము క్రింద ఏదేని పరిహారమును మంజూరుచేయుటకై ఉపక్రమించుటకు పూర్వము, కేసుయొక్క స్వభావమును, పరిస్థితులనుబట్టి పక్షకారుల మధ్య సఖ్యతను కుదుర్చుటకు వీలగు ప్రతి సందర్భములోను, ముందుగా అందుకై సర్వ ప్రయత్నములు నిరంతరము చేయుట న్యాయస్థానముయొక్క కర్తవ్యమైయుండును:

అయితే, 27వ పరిచ్ఛేదముయొక్క ఉపపరిచ్ఛేదము (1)లోని ఖండము (సీ) ఖండము (ఈ), ఖండము (ఎఫ్), ఖండము (జీ) మరియు ఖండము (హెచ్)లలో నిర్దిష్టమైన ఆధారములలో దేనిపైగాని పరిహారమును కోరినట్టి ఏ చర్యకైనను ఈ ఉపపరిచ్ఛేదములో నున్నదేదియు వర్తించదు.

(3) అట్టి సఖ్యతను కుదుర్చుటలో న్యాయస్థానమునకు సహాయపడు నిమిత్తము పక్షకారులు కోరినచో, లేక న్యాయస్థానము అట్లు చేయుట న్యాయమని, సముచితమని తలచినచో, ఆ చర్యలను పదునైదు దినములకు మించని యుక్తమైన కాలావధిపాటు వాయిదావేసి, పక్షకారులు అందుకై పేర్కొనిన ఎవరేని వ్యక్తికిగాని, పక్షకారులు ఏ వ్యక్తిని పేర్కొననిచో న్యాయస్థానము నామనిర్దేశముచేయు ఎవరేని వ్యక్తికిగాని, సఖ్యత కుదరవీలగునా, సఖ్యత కుదిరినదా అను దానిని గూర్చి న్యాయ స్థానమునకు నివేదికను అందజేయవలెనను ఆదేశముతో ఆ విషయమును అప్పగించ వచ్చును, న్యాయస్థానము ఆ చర్యను పరిష్కారముచేయుటలో ఆ నివేదికను తగురీతిగా దృష్టియందుంచుకొనవలెను.

(4) విడాకుల డిక్రీద్వారా వివాహ విచ్ఛేదనము జరిగిన ప్రతి సందర్భములోను, ఆ డిక్రీ ఇచ్చు న్యాయస్థానము, డిక్రీ నకలును పక్షకారులకు చెరియొకటి మూల్య రహితముగ ఈయవలెను.

*విడాకుల చర్యలలోను, ఇతర చర్యల లోను ప్రత్యర్థికి పరిహారము.*

35. విడాకుల కొరకైన, లేక న్యాయిక వేర్పాటు కొరకైన లేక దాంపత్య హక్కుల పునఃస్థాపన కొరకైన ఏదేని చర్యలో కోరిన పరిహారమును ఇచ్చుటకు, అర్జీదారు వ్యభిచరించినట్లు, క్రూరముగా ప్రవర్తించినట్లు, తనను విడిచిపెట్టినట్లు ఆధారమును చూపుచూ ప్రత్యర్థి తన అభ్యంతరమును తెలుపుటయేగాక, ఆ ఆధారముపై ఈ చట్టము క్రింద ఏదేని పరిహారము కొరకు ఎదిరి-క్లెయిము కూడ చేయవచ్చును. అర్జీదారు వ్యభిచరించినట్లు, క్రూరముగా ప్రవర్తించినట్లు, లేక విడిచిపెట్టినట్లు రుజువయినచో న్యాయస్థానము ప్రత్యర్థికి అతడు లేక ఆమె ఆ ఆధారముపై అట్టి పరిహారమును కోరుచు అర్జీ సమర్పించుకొనియుండినచో, ఈ చట్టము క్రింద అతనికి లేక ఆమెకు హక్కు ఉండియుండెడి పరిహారమును ఈయవచ్చును.

*వ్యాజ్య కాలమున మనోవర్తి.*

36. అధ్యాయము 5, లేక అధ్యాయము 6 క్రింద ఏ చర్యలోనైనను భార్యకు తనను తాను పోషించుకొనుటకు మరియు చర్యలకు అవసరమగు వ్యయమును భరించుటకు సరిపోవునంత సొంత ఆదాయమేదియు లేదని జిల్లా న్యాయస్థానమునకు తోచినయెడల, ఆ భార్య దరఖాస్తుపెట్టుకొనిన మీదట, చర్యలకగు వ్యయము చెల్లించవలసినదనియును; భర్త రాబడిని దృష్టియందుంచుకొని న్యాయస్థానమునకు యుక్తమనితోచు మొత్తమును, ఆమెకు చర్యాకాలములో వారమునకొకసారిగాని, నెలకొకసారిగాని చెల్లింపవలసినదనియును భర్తకు న్యాయస్థానము ఉత్తరువు ఈయవచ్చును.

*శాశ్వత మనోవర్తి మరియు భరణ పోషణము.*

37. (1) అధ్యాయము 5, లేక అధ్యాయము 6 క్రింద అధికారితను వినియోగించు ఏ న్యాయస్థానమైనను, డిక్రీని ఇచ్చునప్పుడైనను, ఆ తరువాత ఎప్పుడైనను, అందుకై దరఖాస్తు పెట్టుకొనిన మీదట, భార్యకు సొంత ఆస్తి ఏదేని ఉన్నచో దానిని, భర్త ఆస్తిని, సామర్థ్యమును, పక్షకారుల ప్రవర్తనను, కేసుయొక్క ఇతర పరిస్థితులను దృష్టియందుంచుకొని న్యాయమని న్యాయస్థానమునకు తోచునంత మొత్తమును ఒకే మొత్తముగానైనను, నెలసరిగా, లేదా నియతకాలికముగానైనను, ఆమె జీవిత పర్యంతమునకు మించని కాలమువరకు, అవసరమగుచో భర్తయొక్క ఆస్తిని ప్రభారమునకు గురిచేయుట ద్వారా ఆమె పోషణార్థము ఆమెకు ప్రతిభూతిని కల్పించవలెనని ఉత్తరువు ఈయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు ఇచ్చిన తరువాత ఎప్పుడైనను, పక్షకారులిరువురిలో ఎవరి పరిస్థితులలోనైనను మార్పు కలిగినదని న్యాయస్థానమునకు రూఢియైనచో వారిలో ఎవరి అభ్యర్థనపైనైనను, అట్టి ఏదేని ఉత్తరువును న్యాయస్థానము, తనకు న్యాయమని తోచునట్టి రీతిగా మార్చవచ్చును, మార్పుచేయవచ్చును లేక రద్దుచేయవచ్చును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద అనుకూలమైన ఉత్తరువు పొందిన భార్య పునర్వివాహము చేసుకొనెననిగాని, ఆమె శీలవతిగా ఉండలేదనిగాని న్యాయస్థానమునకు రూఢియైనచో, భర్త అభ్యర్థనపై, అట్టి ఏదేని ఉత్తరువును న్యాయస్థానము, తాను న్యాయమని భావించు రీతిగా మార్చవచ్చును. మార్పుచేయవచ్చును, లేక రద్దుచేయవచ్చును.

*బిడ్డల అభిరక్ష.*

38. అధ్యాయము 5, లేక అధ్యాయము 6 క్రింది ఏ చర్యలోనైనను, మైనరు బిడ్డల అభిరక్ష, పోషణము మరియు చదువును గురించి వీలైనంతమేరకు వారి ఇచ్ఛకు అనుగుణముగ, జిల్లా న్యాయస్థానము ఆయా సమయములందు తాను న్యాయమని, సముచితమని భావించునట్టి మధ్యకాలిక ఉత్తరువులను ఈయవచ్చును.

వాటిని గురించి, నిబంధనలను డిక్రీలో చేర్చవచ్చును, మరియు అందుకై అర్జీదారు దరఖాస్తు పెట్టుకొనినమీదట, డిక్రీ ఇచ్చిన తరువాత అట్టి డిక్రీని పొందుటకు తేబడిన వర్య ఇంకను జరుగుచున్నయెడల ఆ బిడ్డల అభిరక్ష, పోషణము మరియు చదువును గురించి డిక్రీద్వారాగాని, మధ్యకాలిక ఉత్తరువుల ద్వారాగాని చేయదగియుండెడి అన్ని ఉత్తరువులను, నిబంధనలను, ఆయా సమయములందు జిల్లా న్యాయస్థానము చేయవచ్చును. అట్లు చేసిన ఉత్తరువులను, నిబంధనలను ఆయా సమయములందు ప్రతిసంహరించవచ్చును, నిలుపుదలచేయవచ్చును, లేక మార్చవచ్చును.

డిక్రీలపైనను ఉత్తరువుల పైనను అప్పీళ్ళు.

39. (1) అధ్యాయము 5 లేక అధ్యాయము 6 క్రింద ఏ వర్యలోనైనను న్యాయస్థానముచేసెడి డిక్రీలన్నియు ఉపపరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలకులోబడి, ఆ న్యాయస్థానము తన ఆరంభిక సివిలు అధికారితను వినియోగించుచు చేసిన డిక్రీల వలె అపీలు చేయదగినవై యుండును. అట్టి అపీలు ఆ న్యాయస్థానము తన ఆరంభిక సివిలు అధికారితను వినియోగించుచు ఇచ్చిన నిర్ణయములపై సాధారణముగా అపీలు చేయదగియుండెడు న్యాయస్థానమునకు చేయదగియుండును.

(2) ఈ చట్టము క్రింద ఏ వర్యలోనైనను న్యాయస్థానము 37వ పరిచ్ఛేదము లేక 38వ పరిచ్ఛేదము క్రింద చేసెడు ఉత్తరువులు, అవి మధ్యకాలిక ఉత్తరువులు కానివో ఉపపరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలకు లోబడి, అపీలు చేయదగినవై యుండును. అట్టి అపీలు ప్రతిదియు, ఆ న్యాయస్థానము తన ఆరంభిక సివిలు అధికారితను వినియోగించుచు ఇచ్చిన నిర్ణయములపై సాధారణముగా అపీలు చేయదగి యుండెడు న్యాయస్థానమునకు చేయదగియుండును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద కేవలము ఖర్చుల విషయమున ఎట్టి అపీలు ఉండదు.

(4) ఈ పరిచ్ఛేదము క్రింద ప్రతి అపీలును, డిక్రీ లేక ఉత్తరువు తేదీనుండి ముప్పది దినములలోపల చేసుకొనవలెను.

డిక్రీలను ఉత్తరువులను అమలుపరచుట.

39ఏ. అధ్యాయము 5, లేక అధ్యాయము 6 క్రింద ఏ వర్యలోనైనను న్యాయస్థానము ఇచ్చిన అన్ని డిక్రీలను, ఉత్తరువులను ఆరంభిక సివిలు అధికారితను వినియోగించు ఆ న్యాయస్థానము ఇచ్చిన డిక్రీలను, ఉత్తరువులను తత్సమయమున ఏ రీతిగా అమలుపరచెదరో, ఆ రీతిగనే అమలుపరచవలెను.

1908 లోని 5వ చట్టపు వర్తింపు.

40. ఈ చట్టములోగల ఇతర నిబంధనలకును, ఈ విషయమున ఉన్నత న్యాయస్థానము చేయునట్టి నియమావళికినిలోబడి, ఈ చట్టము క్రింద వర్యలన్నిటిని, వీలైనంతవరకు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 ప్రకారము జరుపవలెను.

కొన్ని సందర్భములలో అర్జీలను బదిలీ చేయుటకు అధికారము.

40ఏ. (1) (ఏ) 23వ పరిచ్ఛేదము క్రింద న్యాయిక వేర్పాటు డిక్రీకైగాని 27వ పరిచ్ఛేదము క్రింద విడాకుల డిక్రీకైగాని ప్రార్థించుచు వివాహ పక్షకారులలో ఒకరు, ఈ చట్టము క్రింద అధికారితగల జిల్లా న్యాయస్థానమునకు అర్జీని సమర్పించియుండి, మరియు

(బి) అటు తరువాత 23వ పరిచ్ఛేదము క్రింద న్యాయిక వేర్పాటు డిక్రీకైగాని 27వ పరిచ్ఛేదము క్రింద విడాకుల డిక్రీకైగాని ప్రార్థించుచు ఏ ఆధారముపైనైనను ఆ వివాహ పక్షకారులిరువురిలో రెండవవారు ఈ చట్టము క్రింద అదే జిల్లా న్యాయస్థానములోగాని, ఆ రాజ్యములోని లేక వేరే రాజ్యములోని వేరే జిల్లా న్యాయస్థానములోగాని అర్జీని సమర్పించినయెడల,

ఆ అర్జీ విషయమున ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దిష్టపరచినట్లు వ్యవహరించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) వర్తించు సందర్భములో-

(ఏ) ఆ అర్జీలను ఒకే జిల్లా న్యాయస్థానమునకు సమర్పించినచో, ఆ జిల్లా న్యాయస్థానము ఆ రెండు అర్జీలను కలిపి విచారణచేసి ఆకర్ణించవలెను;

(బీ) ఆ అర్జీలను వేరువేరు జిల్లా న్యాయస్థానములకు సమర్పించినచో మొదటి అర్జీని సమర్పించిన న్యాయస్థానమునకు తరువాత సమర్పించిన అర్జీని బదిలీ చేయవలెను. మరియు మొదటి అర్జీని సమర్పించిన జిల్లా న్యాయస్థానము ఆ రెండు అర్జీలను కలిపి ఆకర్ణించి పరిష్కరించవలెను.

(3) ఉపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (బీ) వర్తించు సందర్భములో, తరువాతి అర్జీని సమర్పించిన జిల్లా న్యాయస్థానము నుండి ఏదేని దావాను లేక చర్యను మొదటి అర్జీ ఏ జిల్లా న్యాయస్థానములో ఉన్నదో ఆ జిల్లా న్యాయస్థానమునకు బదిలీ చేయుటకు సివిలు ప్రక్రియా స్మృతి, 1908 క్రింద సమర్థమైన న్యాయస్థానముగాని సందర్భానుసారముగా ప్రభుత్వముగాని, అట్టి తరువాతి అర్జీని బదిలీచేయుటకు, సదరు స్మృతి క్రింద అట్లు చేయుటకు తనకు అధికారమిచ్చియుండిన ఎటో అట్లే తన అధికారములను వినియోగింపవలెను. 1908లో 5.

చట్టము క్రింద అర్జీల విచారణకు, పరిష్కారమునకు సంబంధించిన ప్రత్యేక నిబంధన.

40బీ. (1) ఈ చట్టము క్రింది అర్జీయొక్క విచారణను, వ్రాసివుంచవలసిన కారణములనుబట్టి మరుసటి దినమునకు మించి వాయిదావేయుట ఆవశ్యకమని న్యాయస్థానము తలచిననే తప్ప, ఈ విచారణకు సంబంధించి న్యాయహితములకు అనుగుణముగా ఆచరణీయమగుమేరకు ఆ విచారణ పూర్తి అగువరకు అనుదినము జరుపవలెను.

(2) ఈ చట్టము క్రింద ప్రతి అర్జీని సాధ్యమైనంత త్వరగా విచారణ చేయవలెను. అర్జీ నోటీసును ప్రత్యర్థికి తామీలుచేసిన తేదీనుండి ఆరు మాసములలో విచారణను పూర్తిచేయుటకు ప్రయత్నించవలెను.

(3) ఈ చట్టము క్రింది ప్రతి అప్పీలును సాధ్యమైనంత త్వరగా ఆకర్ణించవలెను. ప్రత్యర్థికి అపీలు నోటీసు తామీలుచేసిన తేదీనుండి మూడు మాసములలో ఆకర్ణనను పూర్తిచేయుటకు ప్రయత్నించవలెను.

దస్తావేజీ సాక్ష్యము.

40సీ. దీనికి విరుద్ధముగా ఏ అనుశాసనములోనైనను ఏమియున్నప్పటికిని, ఈ చట్టము క్రింది అర్జీ విచారణయందు ఏదేని చర్యలో, తగురీతిగా స్టాంపువేయలేదను, లేక రిజిష్టరుచేయలేదను ఆధారముపైగాని ఏ దస్తావేజుగాని సాక్ష్యములో స్వీకరింప బడుటకు అయోగ్యమైనది కారాదు.

ప్రక్రియను క్రమబద్ధము చేయుచు నియమములను చేయుటకు ఉన్నత న్యాయస్థానమునకు అధికారము. 1908లో 5.

41. (1) ఉన్నత న్యాయస్థానము, రాజపత్రములో అధిసూచన ద్వారా అధ్యాయములు 5, 6 మరియు 7లలోని నిబంధనలను అమలుపరచు నిమిత్తము తాను ఉపయుక్తమని భావించునట్టి ఈ చట్టములోని, మరియు సివిలు ప్రక్రియా స్మృతి, 1908లోని నిబంధనలకు అనుగుణముగా నుండునట్టి నియమములను చేయవలెను.

(2) ప్రత్యేకముగాను మరియు పైన చెప్పిన నిబంధనయొక్క వ్యాపకతకు భంగముకలుగకుండను, అట్టి నియమముల ద్వారా ఈ క్రింది వాటికి నిబంధనలు చేయవలెను. అవేవనగా:—

(ఏ) వ్యభిచారము ఆధారముగా విడాకులకొరకు పెట్టుకొన్న అర్జీలో అర్జీదారు వ్యభిచారిని సహప్రత్యర్థిగా చేర్చుట మరియు అర్జీదారు అట్లు చేర్చ నక్కరలేని పరిస్థితులు;

(బీ) అట్టి సహప్రత్యర్థిపై నష్టపరిహారమును ఇప్పించుట;

(సీ) అధ్యాయము 5, లేక అధ్యాయము 6 క్రింది ఏదేని చర్యలో ఇది వరకే దానికి పక్షకారుకానట్టి ఎవరేని వ్యక్తి అందులో జోక్యముకలుగచేసుకొనుట;

(ఢ్) వివాహముయొక్క రద్దు, లేక విడాకులకొరకు పెట్టుకొను అర్జీయొక్క స్వరూపము, అందులోని విషయములు మరియు అట్టి అర్జీ విషయములో పక్షకారుల కైన ఖర్చుల చెల్లింపు;

1869లో 4. (ఈ) ఈ చట్టములో ఎట్టి నిబంధనగాని, తగిన నిబంధనగాని చేయ నట్టియు, భారత విడాకుల చట్టము, 1869లో నిబంధన చేసినట్టియు, ఏదేని ఇతర విషయము.

## అధ్యాయము 8.

## వివిధ విషయములు.

వ్యావృత్తి. 42. ఈ చట్టములోనున్నదేదియు, ఈ చట్టపు నిబంధనల క్రింద జరగని ఏదేని వివాహపు చెల్లుబడికి భంగము కలిగించదు మరియు ఏ పద్ధతిలోనైనను చేసుకొను వివాహపు చెల్లుబడికి ఈ చట్టము ప్రత్యక్షముగగాని పరోక్షముగగాని భంగము కలిగించునదిగ భావించరాదు.

వివాహిత వ్యక్తి, ఈ చట్టము క్రింద మరల వివాహము చేసుకొనుటకు శాస్తి. 1860లో 45. 43. అధ్యాయము 3లో నిబంధనలు వేరు విధముగనున్ననే తప్ప, ఒక వ్యక్తికి ఇదివరకే వివాహము జరిగియుండి, ఆమె కాని అతడు గాని ఈ చట్టము క్రింద మరల వివాహమును జరుపుకొనినయెడల, ఆ వ్యక్తిని సందర్భానుసారముగా భారత శిక్షా స్మృతియొక్క 494వ పరిచ్ఛేదము లేక 495వ పరిచ్ఛేదము క్రింద అపరాధము చేసినట్లు భావించవలెను మరియు అట్లు జరిగిన వివాహము ప్రభావశూన్యమైనదగును.

ద్వివివాహిత్వమునకు శిక్ష. 44. ఈ చట్టము క్రింద వివాహము జరుపుకున్న ఏ వ్యక్తియైనను, తన భార్య లేదా తన భర్త జీవించియుండగా ఇంకొక వివాహము చేసికొనినచో, భర్త లేక భార్య జీవించియుండగా మరల వివాహము చేసికొన్న అపరాధమునకై భారత శిక్షా

1860లో 45. స్మృతియొక్క 494వ పరిచ్ఛేదము మరియు 495వ పరిచ్ఛేదములో నిబంధించిన శాస్తులకు ఆ వ్యక్తిలోనైయుండును. మరియు అట్లు చేసుకొన్న వివాహము ప్రభావ శూన్యమైనదగును.

తప్పుడు ప్రఖ్యానముపై గాని, సర్టిఫికేటుపైగాని సంతకము చేసినందుకు శాస్తి. 1860లో 45. 45. ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద కోరిన ఏదేని ప్రఖ్యానమును లేదా సర్టిఫికేటును, అందులోని కథనము తప్పుడుదని మరియు అది తప్పుడుదని తాను ఎరిగియుండిగాని, విశ్వసించియుండిగాని, యదార్థమైనది కాదని విశ్వసించియుండి గాని చేయు లేదా రూపొందించు లేదా దానిపై సంతకముచేయు లేదా సాక్ష్యాంకనము చేయు ప్రతి వ్యక్తి భారత శిక్షా స్మృతియొక్క 199వ పరిచ్ఛేదములో వివరించిన అపరాధమును చేసిన వాడగును.

వివాహాధికారి యొక్క అక్రమ చర్యకు శాస్తి. 46. ఎవరేని వివాహాధికారి ఎరిగియుండియు, బుద్ధిపూర్వకముగాను, ఈ చట్టము క్రింద వివాహమును—

(1) 5వ పరిచ్ఛేదములో కోరిన విధముగా అట్టి వివాహమునకు సంబంధించిన నోటీసును ప్రకటించకుండా; లేక

(2) అట్టి వివాహ నోటీసును ప్రకటించిన ముప్పది దినములలోపల; లేదా

(3) ఈ చట్టములోనున్న ఏదేని ఇతర నిబంధనను ఉల్లంఘించి జరుపుచో అతడు ఒక సంవత్సరముదాక ఉండగల కాలావధికి సాధారణ కారావాసముతోగాని, ఐదు నందల రూపాయలదాక ఉండగల జుర్మానాతోగాని, ఈ రెండింటితోగాని శిక్షింపదగి యుండును.

47. (1) ఈ చట్టము క్రింద ఉంచెడి వివాహ సర్టిఫికేటు పుస్తకమును యుక్తమైన అన్ని వేళలలో తనిఖీచేసుకొనుటకు అందుబాటులో ఉంచవలెను, మరియు అది అందులోనున్న కథనములకు సాక్ష్యముగా స్వీకారయోగ్యమైనదై యుండును. వివాహ సర్టిఫికెటు పుస్తకము తనిఖీచేసి కొనుటకు అందుబాటులో వుంచుట.

(2) వివాహ సర్టిఫికేటు పుస్తకములోని ధ్రువీకృత ఉదాహృతులకొరకు దరఖాస్తుపెట్టుకొని, దరఖాస్తుదారు విహిత ఫీజును చెల్లించిన మీదట అతనికి, వివాహాధికారి వాటిని ఈయవలెను.

48. రాజ్యములోని ప్రతి వివాహాధికారి, ఆ రాజ్యములోని జనన, మరణ మరియు వివాహముల రిజిస్ట్రారు-జనరలుకు, విహితపరచునట్టి అంతరావధులలోను, అట్టి ప్రరూపములోను, అట్టి కడపటి అంతరావధి నుండి వివాహ సర్టిఫికేటు పుస్తకములో తాను చేసిన అన్ని నమోదులకు సరియైన నకళ్లను పంపవలెను. మరియు ఈ చట్టము విస్తరించు రాజ్యక్షేత్రముల వెలుపల నుండు వివాహాధికారుల విషయములో, ఆ సరియైన నకలును ఈ విషయమై కేంద్ర ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి ప్రాధికారికి పంపవలెను. వివాహ రిజిస్ట్రారులలోని నమోదుల నకళ్ళను పంపుట.

49. (1) వివాహ సర్టిఫికేటు పుస్తకములోని ఏదేని నమోదునందు ప్రరూపత: లేక సారత: ఏదేని తప్పుకలదని కనుగొనిన ఎవరేని వివాహాధికారి అట్టి తప్పును కనుగొనిన పిమ్మట ఒక మాసములోపల, వివాహిత వ్యక్తుల సమక్షమునగాని, లేక వారు మరణించిన లేదా హాజరులోలేని సందర్భములో ఇతర విశ్వసనీయ సాక్షులిరువురి సమక్షమునగాని, మొదట చేసిన నమోదులో ఎట్టి మార్పుచేయకుండ మార్జినులో నమోదుచేయుట ద్వారా ఆ తప్పును సరిదిద్దవలెను. మార్జినులో చేసిన నమోదు వద్ద సంతకముచేసి అట్లు సరిదిద్దిన తేదీని వేయవలెను. వివాహాధికారి అందుకు/ సంబంధించిన సర్టిఫికేటులో కూడ మార్జినులో అటువంటి నమోదునే చేయవలెను. తప్పులను సరిదిద్దుట.

(2) ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ప్రతి దిద్దుబాటుకు, అది ఎవరి సమక్షమున చేయడమైనదో, ఆ సాక్షులు సాక్ష్యాంకనము చేయవలెను.

(3) ఏదేని నమోదుయొక్క నకలు 48వ పరిచ్ఛేదము క్రింద, రిజిస్ట్రారు-జనరలుకుగాని, ఇతర ప్రాధికారికిగాని ఇదివరకే పంపియుండినయెడల వివాహాధికారి, మొదట చేసిన తప్పు నమోదుయొక్కయు, అందు మార్జినులో చేసిన దిద్దుబాట్ల యొక్కయు వేరొక సర్టిఫికేటును అదే రీతిగ తయారుచేసి పంపవలెను.

50. (1) ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటకై కేంద్ర ప్రభుత్వ అధికారుల విషయములో కేంద్ర ప్రభుత్వము, ఇతర విషయములన్నింటిలో రాజ్య ప్రభుత్వము, రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును. నియమములు చేయుటకు అధికారము

(2) ప్రత్యేకముగాను మరియు పైన చెప్పిన అధికారములయొక్క వ్యాపకతకు భంగము కలుగకుండను, అట్టి నియమముల ద్వారా, ఈ క్రింది విషయములన్నింటికి లేక వాటిలో వేటికైనను నిబంధనలు చేయవచ్చును; అవేవనగా:-

(ఏ) వివాహాధికారుల కర్తవ్యములు, అధికారములు మరియు వారు అధికారితను వినియోగించు ప్రాంతములు;

(బీ) వివాహాధికారి ఈ చట్టము క్రింద పరిశీలనలు జరుపు రీతి మరియు అందుకై ప్రక్రియ;

(సీ) ఈ చట్టము ద్వారా లేక ఈ చట్టము క్రింద కోరిన ఏవేని పుస్తకములను నిర్వహించవలసిన ప్రరూపము మరియు రీతి;

(డి) ఈ చట్టము క్రింద వివాహాధికారికి అప్పగించిన ఏదేని కర్తవ్య నిర్వర్తనకుగాను వసూలుచేయదగు ఫీజు;

(ఈ) 16వ పరిచ్ఛేదము క్రింద పట్టీకు నోటీసునీయవలసిన రీతి;

(ఎఫ్) 48వ పరిచ్ఛేదమునసుసరించి, వివాహ సర్టిఫికేటు పుస్తకములోని నమోదుల నకళ్లను పంపవలసిన ప్రరూపము మరియు అంతరావధులు;

(జి) విహితపరచదగు లేక విహితపరచవలసిన ఏదేని ఇతర విషయము.

*(3) ఈ చట్టము క్రింద కేంద్రప్రభుత్వము చేసిన ప్రతి నియమమును, దానిని చేసిన పిమ్మట వీలయినంత త్వరితముగ, పార్లమెంటు అధివేశనములోనున్న సమయమున, మొత్తము ముప్పది దినముల కాలావధిపాటు దాని ప్రతియొక సదనము సమక్షమున ఉంచవలెను. ఆ ముప్పది దినములు, ఒకే అధివేశనములోగాని, రెండు లేక అంతకు మించిన వెనువెంటనే వచ్చు అధివేశనములలోగాని చేరియుండవచ్చును. మరియు పైన చెప్పిన అధివేశనమునకు లేక వరుసగా వచ్చు అధివేశనములకు వెను వెంటనే వచ్చు అధివేశనము ముగియుటకు పూర్వమే ఆ నియమములో ఏదేని మార్పు చేయుటకు ఉభయసదనములు అంగీకరించినచో లేక ఆ నియమమును అట్లు చేయరాదని ఉభయసదనములు అంగీకరించినచో, అటుపిమ్మట ఆ నియమము అట్లు మార్పు చేసిన రూపములో మాత్రమే ప్రభావము కలిగియుండును, లేక సందర్భానుసారముగా ప్రభావ రహితమైయుండును, అయినప్పటికిని, ఆ నియమమునందలి ఏదేని అట్టి మార్పుగాని, ఆ నియమపు రద్దుగాని అంతకు పూర్వము ఆ నియమము క్రింద చేసిన దేని శాసన మాన్యతకైనను భంగము కలిగించదు;

(4) ఈ చట్టము క్రింద రాజ్యప్రభుత్వము చేసిన ప్రతి నియమమును దానిని చేసిన వెంటనే రాజ్య శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

రద్దు మరియు వ్యావృత్తులు. 1872లో 3. 51. (1) ప్రత్యేక వివాహ చట్టము, 1872 మరియు ఈ చట్ట ప్రారంభము నకు అవ్యవహిత పూర్వము, భాగము (బి)లోని ఏదేని రాజ్యములో అమలులోనున్న ప్రత్యేక వివాహ చట్టము, 1872నకు సమరూపమైన ఏదేని శాసనము ఇందు మూలముగా రద్దైనవి.

(2) అట్లు రద్దైనప్పటికిని,-

1872లో 3. (ఏ) ప్రత్యేక వివాహ చట్టము, 1872 లేక ఏదేని అట్టి సమరూప శాసనము క్రింద తగురీతిగా జరిగిన అన్ని వివాహములను ఈ చట్టము క్రింద జరిగినట్లు భావించవలెను;

(బి) ఈ చట్టము అమలులోనికి వచ్చినపుడు, ఏదేని న్యాయస్థానములో జరుగుచున్న వైవాహిక వ్యాజ్యములను మరియు విషయములను గురించిన అన్ని దావాలను, చర్యలను అట్టి న్యాయస్థానము వీలయినంతవరకు, అవి మొదట ఈ చట్టము క్రింద చేసియుండిన ఎట్లో, అట్లే చర్యతీసుకొని నిర్ణయించవలెను.

(3) ఉప-పరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలు, సమరూప శాసనము అనుశాసనము అయిన ఎట్లో అట్లే, అట్టి సమరూప శాసనముయొక్క రద్దుకు
1897 లో 10. వర్తించెడి సాధారణ ఖండముల చట్టము, 1897 యొక్క 6వ పరిచ్ఛేదములోని నిబంధనలకు భంగము కలిగించవు.

---

*1983లోని 20వ చట్టపు 2వ పరిచ్ఛేదము మరియు అనుసూచి ద్వారా 15-3-1984 లగాయతు చొప్పించబడినది.

# ఒకటవ అనుసూచి

(2(బీ) పరిచ్ఛేదము చూడుము)

## వరుసకాని సంబంధములు

### భాగము 1:

1. తల్లి
2. తండ్రియొక్క వితంతువు (మారుతల్లి)
3. తల్లికి తల్లి (అమ్మమ్మ)
4. తల్లి తండ్రియొక్క వితంతువు (తల్లికి మారుతల్లి)
5. తల్లి తల్లికి తల్లి
6. తల్లి తల్లికి తండ్రియొక్క వితంతువు (తల్లి తల్లికి మారుతల్లి)
7. తల్లి తండ్రికి తల్లి
8. తల్లి తండ్రికి తండ్రియొక్క వితంతువు (తల్లి తండ్రికి మారుతల్లి)
9. తండ్రికి తల్లి (నాయనమ్మ)
10. తండ్రి తండ్రియొక్క వితంతువు (తండ్రికి మారుతల్లి)
11. తండ్రి తల్లికి తల్లి.
12. తండ్రి తల్లికి తండ్రియొక్క వితంతువు (తండ్రి తల్లికి మారుతల్లి)
13. తండ్రి తండ్రికి తల్లి.
14. తండ్రి తండ్రికి తండ్రియొక్క వితంతువు (తండ్రి తండ్రికి మారుతల్లి)
15. పుత్రిక
16. పుత్రుని వితంతువు
17. పుత్రికకు పుత్రిక
18. పుత్రిక పుత్రుని వితంతువు.
19. పుత్రుని పుత్రిక
20. పుత్రునియొక్క పుత్రుని వితంతువు.
21. పుత్రిక పుత్రికకు పుత్రిక
22. పుత్రిక పుత్రికయొక్క పుత్రుని వితంతువు
23. పుత్రికయొక్క పుత్రుని పుత్రిక
24. పుత్రికయొక్క పుత్రుని పుత్రుని వితంతువు.
25. పుత్రుని పుత్రికకు పుత్రిక
26. పుత్రుని పుత్రికయొక్క పుత్రుని వితంతువు
27. పుత్రునియొక్క పుత్రుని పుత్రిక
28. పుత్రునియొక్క పుత్రుని పుత్రుని వితంతువు.
29. సోదరి
30. సోదరి పుత్రిక
31. సోదరుని పుత్రిక
32. తల్లి సోదరి
33. తండ్రి సోదరి
34. తండ్రి సోదరుని పుత్రిక
35. తండ్రి సోదరియొక్క పుత్రిక
36. తల్లి సోదరియొక్క పుత్రిక
37. తల్లి సోదరుని పుత్రిక

<u>విశదీకరణము</u>:- ఈ భాగము నిమిత్తము "వితంతువు" అను పదపరిధిలో విడాకులు పొందిన భార్య చేరును.

భాగము 2.

1. తండ్రి
2. తల్లియొక్క భర్త (మారు తండ్రి)
3. తండ్రికి తండ్రి
4. తండ్రి తల్లియొక్క భర్త (తండ్రికి మారు తండ్రి)
5. తండ్రి తండ్రికి తండ్రి
6. తండ్రి తండ్రికి తల్లియొక్క భర్త (తండ్రి తండ్రికి మారుతండ్రి)
7. తండ్రి తల్లికి తండ్రి
8. తండ్రి తల్లికి తల్లియొక్క భర్త (తండ్రి తల్లికి మారుతండ్రి)
9. తల్లికి తండ్రి
10. తల్లి తల్లియొక్క భర్త (తల్లికి మారుతండ్రి)
11. తల్లి తండ్రికి తండ్రి
12. తల్లి తండ్రికి తల్లియొక్క భర్త (తల్లి తండ్రికి మారుతండ్రి)
13. తల్లి తల్లికి తండ్రి
14. తల్లి తల్లికి తల్లియొక్క భర్త (తల్లి తల్లికి మారుతండ్రి)
15. పుత్రుడు
16. పుత్రికయొక్క భర్త.
17. పుత్రుని పుత్రుడు
18. పుత్రుని పుత్రికయొక్క భర్త.
19. పుత్రికయొక్క పుత్రుడు
20. పుత్రిక పుత్రికయొక్క భర్త
21. పుత్రుని పుత్రునికి పుత్రుడు
22. పుత్రుని పుత్రుని పుత్రికయొక్క భర్త
23. పుత్రుని పుత్రికయొక్క పుత్రుడు
24. పుత్రుని పుత్రికకు పుత్రికయొక్క భర్త
25. పుత్రికయొక్క పుత్రుని పుత్రుడు
26. పుత్రిక పుత్రుని పుత్రికయొక్క భర్త
27. పుత్రిక పుత్రికయొక్క పుత్రుడు
28. పుత్రిక పుత్రికకు పుత్రికయొక్క భర్త
29. సోదరుడు
30. సోదరుని పుత్రుడు
31. సోదరి పుత్రుడు
32. తల్లి సోదరుడు
33. తండ్రి సోదరుడు
34. తండ్రి సోదరునియొక్క పుత్రుడు.
35. తండ్రి సోదరియొక్క పుత్రుడు.
36. తల్లి సోదరియొక్క పుత్రుడు.
37. తల్లి సోదరుని పుత్రుడు

<u>విశదీకరణము</u>:- ఈ భాగము నిమిత్తము "భర్త" అను పదపరిధిలో విడాకులు పొందిన భర్త చేరును.

రెండవ అనుసూచి

(5వ పరిచ్ఛేదము చూడుము)

<u>సంకల్పిత వివాహపు నోటీసు</u>

జిల్లా వివాహాధికారికి,

ఈ నోటీసు తేదీనుండి మూడు క్యాలెండరు మాసములలోపల మేము ప్రత్యేక వివాహ చట్టము, 1954 క్రింద వివాహము చేసుకొనదలచినామని ఇందుమూలముగ మీకు నోటీసు ఇచ్చుచున్నాము.

| పేరు | స్థితి | వృత్తి | వయస్సు | నివాస స్థానము | ప్రస్తుత నివాస స్థానము స్థిర మైనది కానిచో స్థిర నివాస స్థానము. | ఎంత కాలము నుండి నివసించు చున్నది. |
|---|---|---|---|---|---|---|
| ఏ.బీ. | అవివాహితుడు<br>విధురుడు<br>విడాకులు<br>పొందిన వ్యక్తి | | | | | |
| సీ.డీ. | అవివాహితురాలు<br>వితంతువు<br>విడాకులు<br>పొందిన వ్యక్తి | | | | | |

తేదీ: . . . . . . . . . . . . .

సంతకము చేయడమైనది.

(సంతకము) ఏ.బీ.

(సంతకము) సీ.డీ.

## మూడవ అనుసూచి

(11వ పరిచ్ఛేదము చూడుము)

### వరుడు చేయవలసిన ప్రఖ్యానము.

ఏ.బీ., అను నేను ఇందుమూలముగ ఈ క్రింది విధముగ ప్రఖ్యానము చేయుచున్నాను:-

1. ప్రస్తుతము నేను అవివాహితుడను. (లేక సందర్భానుసారముగ విధురుడను, లేక విడాకులు పొందిన వ్యక్తిని).

2. నాకు ............ సంవత్సరముల వయస్సు నిండినది.

3. వరుసకాని సంబంధముల లోపల సీ.డీ. (వధువు)తో నాకు బంధుత్వము లేదు.

4. ఈ ప్రఖ్యానములో తెలిపినదేదైనను తప్పుడుగా నున్నచో మరియు అది తప్పుడుదని ఎరిగియు లేక విశ్వసించియు లేదా అది యదార్థమైనదని విశ్వసించకయు అట్లు తెలిపినచో నేను కారావాసమునకు, జుర్మానాకు కూడ గురియగుదునని నాకు తెలియును.

(సంతకము)

ఏ.బీ. (వరుడు)

### వధువు చేయవలసిన ప్రఖ్యానము.

సీ.డీ., అను నేను ఇందుమూలముగ ఈ క్రింది విధముగ ప్రఖ్యానము చేయుచున్నాను:-

1. ప్రస్తుతము నేను అవివాహితురాలిని (లేక సందర్భానుసారముగ వితంతువును, లేక విడాకులు పొందిన వ్యక్తిని.)

2· నాకు ·················· సంవత్సరముల వయస్సు నిండినది·

3· వరుసకాని సంబంధములలోపల ఏ·బీ· (వరుడు)తో నాకు బంధుత్వము లేదు·

4· ఈ ప్రఖ్యానములో తెలిపినదేద్కైనను తప్పుడుగా నున్నచో మరియు అది తప్పుడుదని ఎరిగియు లేక విశ్వసించియు లేదా అది యదార్థమైనదని విశ్వసించకయు అట్లు తెలిపినచో నేను కారావాసమునకు, జుర్మానాకు కూడ గురియగుదునని నాకు తెలియును·

(సంతకము)

సీ·డీ· (వధువు)

పైన ఏ·బీ· మరియు సీ·డీ· అను పేర్లలో తెలిపిన వారు మా సమక్షమున సంతకము చేసినారు· మాకు తెలిసినంత వరకు ఆ వివాహమునకు శాసనపరమైన ఆటంకమేదియు లేదు·

(సంతకము) జి·హెచ్·
(సంతకము) ఐ·జే· } ముగ్గురు సాక్షులు·
(సంతకము) కే·ఎల్·

ధ్రువీకరణ సంతకము ఈ·ఎఫ్·

తేదీ: ··············· వివాహాధికారి·

## నాల్గవ అనుసూచి

(13వ పరిచ్ఛేదము చూడుము)

## వివాహ సర్టిఫికేటు

ఈ·ఎఫ్·, అను నేను ············ తేదీన ఏ·బీ· మరియు సీ·డీ· అను వారు నా వద్దకు వచ్చిరనియు, వారిరువురు నా సమక్షముననుఈ దిగువ సంతకము చేసిన ముగ్గురు సాక్షుల సమక్షమునను 11వ పరిచ్ఛేదము ద్వారా కోరిన ప్రఖ్యానమును చేసినారనియు, నా సమక్షమున వారిరువురికి ఈ చట్టము క్రింద వివాహము జరిగినదనియు ఇందుమూలముగ ధ్రువీకరించుచున్నాను·

(సంతకము) ఈ·ఎఫ్·

················· యొక్క వివాహాధికారి

(సంతకము)

ఏ·బీ· (వరుడు)

(సంతకము)

సీ·డీ· (వధువు)

(సంతకము) జి·హెచ్·
(సంతకము) ఐ·జే· } ముగ్గురు సాక్షులు·
(సంతకము) కే·ఎల్·

తేదీ: ·············

## ఐదవ అనుసూచి

(16వ పరిచ్ఛేదము చూడుము)

### ఇతర పద్ధతులలో జరిగిన వివాహమును గురించిన సర్టిఫికేటు.

ఈ.ఎఫ్., అను నేను, ............. తేదీన ఏ.బీ. మరియు సీ.డీ.* అను వారు నావద్దకు వచ్చిరనియు వారిరువురు, వారికి వివాహము జరిగినట్లుగను, వివాహము జరిగినప్పటి నుండి వారు భార్యభర్తలుగ కలిసి ఉంటున్నట్లుగను నా సమక్షమునను, ఈ దిగువ సంతకముచేసిన ముగ్గురు సాక్షుల సమక్షమునను ప్రఖ్యాసించినారనియు, వారి వివాహమును ఈ చట్టము క్రింద రిజిస్టరు చేసికొనదలచిన మేరకు వారి కోరిక ప్రకారము ఆ వివాహము ............. తేదీనుండి అమలు కలిగి ఉన్నట్లుగా ఈ చట్టము క్రింద రిజిస్టరు చేయబడినదనియు ఇందుమూలముగ ధ్రువీకరించుచున్నాను.

(సంతకము) ఈ.ఎఫ్.

................. యొక్క వివాహాధికారి.

(సంతకము)

ఏ.బీ. (భర్త)

(సంతకము)

సీ.డీ. (భార్య)

(సంతకము) టి.హెచ్.
(సంతకము) ఐ.జే.
(సంతకము) కే.ఎల్.
} ముగ్గురు సాక్షులు.

తేదీ: ...............

---

* పక్షకారుల వివరములను తెలుపుడు.